## సీఎం సహాయానిధి 15.80 లక్షల చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ... పేదవర్గాలందరికీ వైద్య సేవలు అందించేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. పెడన నియోజకవర్గంలోని పలువురు పేదలు పలు ఆసుపత్రులలో వివిధ రకాల చికిత్సలు పొందిన వారికి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 31 మందికి మంజూరు అయిన రు. 15 లక్షల 80 వేల 888 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు రెండు ఎల్ వో సి లను లబ్దిదారులకు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పెడన తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు వారి స్వగృహం నందు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇంటి పెద్ద కొడుకుగా చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కొనియాడారు. తమను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కు పార్టీ నేతలు లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు జడ్పీటీసీ అర్జా నగేష్ శీరం ప్రసాద్ యక్కల శ్యామలయ్య మట్టా వెంకటేశ్వరావు కన్నెపోటి సాయికిరణ్ పరసా వెంకటేశ్వరావు ఊసా మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎల్ఐసి సీనియర్ డివిజన్ మేనేజర్ సుధాకర్



**తిరువూరు,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** తిరువూరు మధిర రోడ్డులో ఉన్న అభాగ్యుల పాలిట అమృత వర్షిని సంఘ సేవకురాలు మదర్ తెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎల్ఐసి సీనియర్ డివిజన్ మేనేజర్ సుధాకర్ అనంతరం మధిర రోడ్డులో మొక్కలు నాటారు ఆయన మాట్లాడుతూ మా మానవ జీవన పరిణామానికి మొక్కలు పెంచటం మంచిది మొక్కలు పెంచడం ద్వారా పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించవచ్చు మొక్కలు లేకపోతే మానవ జీవితం జీవన ప్రమాణ ప్రమాదకరంగా మారుతుంది మొక్కల నుండి ఆక్సిజన్ మన ప్రాణాలను కాపాడుతుంది మొక్కలు మన జీవితంలో ముఖ్యమైన భాగం చెట్లు నాటి వాటిని పెంచడం మన బాధ్యత భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించవచ్చు తిరువూరు ఎల్ఐసి బ్రాంచ్ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉంది దానికి కృషి చేసిన ఎల్ఐసి ఏజెంట్లు బ్రాంచ్ మేనేజర్ సిబ్బంది బాగా పని చేశారని సుధాకర్ తెలియజేశారు

## విశ్వభారతి విద్యార్థులకు జిల్లా స్థాయి బహుమతులు



**పెడన,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** వినియోగదారుల దినోత్సవ సందర్భముగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో స్థానిక విశ్వభారతి హై స్కూల్ కు చెందిన పరసా దేవి మహిక్షిత 10 వ తరగతి లంకె జగదీష్ వర్మ 9వ తరగతి కు వక్తృత్వ పోటీలలోజిల్లా స్థాయి లో తెలుగు ఇంగ్లీష్ మీడియం లలో ద్వితీయ బహుమతి సాధించి ప్రశంసాపత్రం 3 వేలు రూపాయల నగదు బహుమతు లను జాయింట్ కలెక్టర్ ఎమ్ నవీన్ డిఎస్ ఒ జి మోహన్ బాబు చేతుల మీదుగా అందజేశారు. పాండు రంగ మున్సిపల్ హైస్కూల్ మచిలీపట్నం నందు జరిగిన కార్యక్రమములోఅందుకున్నట్లు ప్రిన్సిపాల్ ఏ గౌరీ ప్రసాద్ తెలిపారు. విజేత లను ఉపాధ్యాయులు జి బేబీ పిడి లక్ష్మి తల్లి తండ్రులు అభినందనలు తెలియ చేశారు.

## బ్రహ్మాపురం సబ్ పోస్టాఫీసు తరలించవద్దు...

- చీఫ్ పోస్ట్ జనరల్ అజిత్ శర్మ ను కలిసి విన్నవించిన బ్రహ్మాపురం వాసులు



**పెడన,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** బ్రహ్మాపురం ప్రాంతంలో అనేక దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న సబ్ పోస్టాఫీసు తరలించడం వలన కలంకారి,చేనేత కార్మికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని, ఇక్కడ కూలీ పని చేసుకుని జీవనం సాగిస్తున్న వారికి ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. చీఫ్ పోస్ట్ జనరల్ అజిత్ శర్మను కలిసిన వారిలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, కోసనం హేమకుమార్ కుర్మా సుధాకర్ ఉక్కెం శంకరరావు పృథ్వీ వినోద్ తదితరులు ఉన్నారు

## క్రిస్టమస్ శుభాకాంక్షలు



**తిరువూరు,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ప్రపంచవ్యాప్తంగా క్రిస్టమస్ పండుగ జరుపుకుంటున్న క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు ప్రభువైన ఏసుక్రీస్తు జననం ప్రపంచ శాంతికి నిర్వచనం సర్వ మానవాళి రక్షించడానికి పరలోకము నుండి భూమి మీదికి దిగి పరలోక రక్షణ అనే బహుమానమును మనందరి కొరకు తీసుకువచ్చిన ప్రభువైన ఏసుక్రీస్తు ఆయన బోధనలు ఆయనలో ఉన్న శాంతి సమాధానము కరుణ దయ మనందరికీ కలగజేసిన కరుణామయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు

# మెట్రోపాలిటన్ మిషన్ చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

- వృద్ధులకు,మహిళలకు నూతన వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ
- క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ





**మైలవరం,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** స్థానిక బాలయోగి నగర్ మెట్రోపాలిటన్ మిషన్ చర్చిలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో మైలవరం మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ పాల్గొన్నారు. చర్చి పాస్టర్ మందా ప్రకాశ్ బాబు ఆరాధన నడిపించారు. ఏసు క్రీస్తు జననం, జీవన విధానం,ఆయన పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసం గురించి భక్తులకు వివరించారు. మదర్ థెరీసా ఛారిటబుల్ అధ్యక్షురాలు కోయ సుధ మాట్లాడుతూ మానవ మనుగడకు ఏసుక్రీస్తు భోదనలు అనుచరణీయం అని,ప్రభు మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని ఆకాంక్షించా రు. అనంతరం క్రిస్మస్ కేక్ ని కట్ చేశారు. అనారో గ్యంతో బాధ పడుతున్న వృద్దులను ప్రత్యేకంగా కలిసి నూతన వస్త్రాలు, స్వీట్లు పంపిణీ చేశారు. చేసారు,వితంతువులకు నూతన వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కె.నాగమణి, ఎన్.ధనలక్ష్మి, అరుణ, కీర్తి,శామనతి మందా సలోమి ట్రస్ట్ సభ్యులు రాజేంద్ర ప్రసాద్, సంఘస్తులు వృద్దులు, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసిన కె.వి.ఆర్



**విస్సన్నపేట,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో విద్యారంగ సేవలలో 19 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంలో కె వి ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత( కె.వి.ఆర్ ) కె.వి.ఆర్ ఒకేషనల్ అండ్ జూనియర్ కాలేజీ అధినేత అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకుం టారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆయన కేకు కట్ చేసి అందరికీ అందించారు. విద్యారంగంలో వినూత్న విప్లవాత్మకమైన అడుగులు వేసే లక్ష్యంగా కొత్త వరవడికి శ్రీకారం చుట్టాలనే ఆలోచనతో ప్రతి విద్యార్థి జీవితానికి భరోసా అందించాలని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు విద్యా రంగం నుండి ఉద్యోగ రంగానికి ఒక వారధిగా మారాలని సంకల్పం చేసుకున్నామన్నారు. తమ సొసైటీ ద్వారా కోచింగ్ పొందిన వేలాదిమంది ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని వారి అందరి ఆశీస్సులతో కె.వి.ఆర్ జూనియర్ కళాశాల విద్యతో పాటు మరోవైపు ఒకేషనల్ కోర్సులను కూడా అందించాలన్న ఆలోచన ఇప్పటివరకు తాము ఇస్తున్న కోర్సులకు అదనంగా ఇంటర్ విద్య నుండే పోటీ పరీక్షల్లో సృజనాత్మకతను ప్రతిభా పాటవాలను వెలిగి తీసేందుకు వైకుంఠపాళీ చిత్రపటం లో నిచ్చన వలె ప్రతి విద్యార్థికి పరమపద సోపానంగా వెన్నుదన్నుగా ఉండే అడుగులు వేస్తున్నామన్నారు. సెలవ రోజులలో గ్రామ గ్రామాన కుటుంబాలను కలిసి చదువుతోపాటు ఉద్యోగం సాధించేందుకు తాము వేస్తున్న ప్రణాళికలను తెలియజేస్తున్నామన్నారు .బడుగు బలహీన వర్గాల వారు అతి తక్కువ సమయంలో ఉద్యోగంతో జీవితంలో స్థిరపడాలని తాము కన్న కలలు సహకారం చేసుకునేందుకు ఇంటర్ విద్యతోపాటు ఒకేషనల్ కోర్సులను తమ కళాశాలలో అందిస్తున్నామని కె.వి.ఆర్ చెప్పారు. డ్రైరింగ్, వెటర్నరీ అసిస్టెంట్, అగ్రికల్చర్ కోర్స్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్స్, నర్సింగ్, సర్వేయర్, ఫిజియోథెరపీ తదితర కోర్సులను చదువుకుంటూనే మరోవైపు ఉద్యోగాలు సాధించేందుకు ప్రతివారం రెండు రోజులు కోచింగ్ ఇవ్వబడునని కె.వి.ఆర్ తెలిపారు. ఉన్నత చదువులతో పాటు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు పొందేందుకు సంపూర్ణ శిక్షణ ఇస్తూ కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల వారధి కానున్నదని వివరించారు. పదవ తరగతి పాసైన విద్యార్థినీ విద్యార్థులు రెండు సంవత్సరాల కాల పరిధిలో అడ్మిషన్ తీసుకొని అతి తక్కువ ఫీజులతో ప్రభుత్వ పరంగా పొందే రాయితీలతో విద్యార్థి దశ నుండే వారి జీవితాలను బంగారు బాటలలో పయనించే విధంగా అడుగులు వేయవచ్చన్నారు. పోటీ పరీక్షలు గురించి అవగాహన కల్పించడమే కాకుండా కళాశాల చదువుతోపాటు మరోవైపు అనుభవజ్ఞులైన గెస్ట్ ఫ్యాకల్టీలసే క్లాసులు నిర్వహిస్తూ సంబంధిత పోటీ పరీక్షలకు వారి అర్హతను బట్టి మోడల్ పేపర్లు ఎగ్జామినేషన్స్ మోటివేషన్ క్లాసులు నిర్వహించేందుకు విజయవాడ, అవనిగడ్డ, కాకినాడ, హైదరాబాద్ మొదలగు నగరాల నుండి అపార అనుభవం కలిగిన ఫ్యాకల్టీల చేత బోధనా తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. 2008వ సంవత్సరంలో కె.వి.ఆర్ కోచింగ్ సెంటర్ ని ప్రారంభించి టిటిసి, టెట్, డీఎస్సీ ,కానిస్టేబుల్, సచివాలయం పోస్టులు ఏఎన్ఎం పంచాయతీ సెక్రెటరీ మహిళా పోలీస్ వెటర్నరీ అగ్రికల్చర్ తదితర పోస్టులకు తమ సెంటర్ నందు కోచింగ్ పొందిన వారు 200 మంది విద్యార్థులు తమ కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం జరిగిందన్నారు. కె.వి.ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఎదుగుదలకు వెన్నుదన్నుగా నిలిచి భరోసా ఇస్తున్న ఉపాధ్యాయ బృందానికి పూర్వ విద్యార్థులకు శ్రేయోభిలాషులకు బంధుమిత్రులకు స్నేహితులకు మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరున ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. చదువుకునే సమయంలోనే పోటీ పరీక్షలకు ఉచితంగా కోచింగ్ ఇస్తూ ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలకు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. 20 25- 20 26 విద్యా సంవత్సరం విద్యార్థుల జీవితాలకు బంగారు బాట వేసేందుకు కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల అందరం ముందుకు వచ్చిందని మా ఎదుగుదలకు ప్రతి ఒక్కరు ఆశీస్సులు అందించాలని మనసా వాచా కర్మణా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధానుసారం కోరుతున్నానని ఆయన వినమ్రతతో చెప్పారు. విస్సన్నపేట, రెడ్డిగూడెం,ఏ కొండూరు, తిరువూరు, గంపలగూడెం, చాట్రాయి, మైలవరం, శివాపురం, తెలంగాణ బోర్డర్ మండలాల నుండి కూడా ఇంటర్మీడియట్ చదువుతో పాటు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి టీచింగ్ మరియు ఉద్యోగాలకు అనుభోగ్యుల చేత కోచింగ్ కాన్సెప్ట్ పట్ల ఆకర్షితులై లక్ష్యసాధనకు ముందుకు రావటం శుభ పరిణామం అన్నారు.

# ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలలో యోగాపై అవగాహన సదస్సు





**కాకినాడ,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాల అనుబంధ సంస్థ ఆదిత్య స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో యోగాపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఆదిత్య స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ప్రిన్సిపాల్ డి. బ్యూలా తెలియజేశారు. ముఖ్య అతిథులుగా దివ్య బాబాజి సుషుమ్న క్రియ యోగా ఫౌండేషన్ వారు డాక్టర్ శృతి కీర్తి, కళావతి మేడం ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా.బి. ఈ.వి.ఎల్.నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ జి.సత్య పాల్గొన్నారు. డా.శృతి కీర్తి మాట్లాడుతూ యోగ అంటే కేవలం ఆసనాలే కాదని మనసుకి, ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే విధంగా 108 రకాలుగా ఉన్నాయని, మానవుని మెదడు రెండు భాగాలుగా విభజించబడిందని ఒకటి స్పృహ రెండు అచేతన స్పృహ అని అచేతన మెదడులో మన అనవసరమైన మాటలను రోజుకి 60 వేలు ఆలోచనలను తీసుకుంటుందని అంతకన్నా ఎక్కువ ఉండకూడదని అంతకన్నా ఎక్కువగా ఉంటే మానవుని మానసిక ఆరోగ్యానికి భంగం కలుగుతుందని, మన ఆలోచనలను ఆచరణలో పెట్టుకోవడానికి విద్యార్థులకు ఒక రకమైన విధానాన్ని తెలియజేశారు. ముందుగా నిటారుగా కూర్చొని జ్ఞానముద్రను పెట్టి కళ్ళు మూసుకుని మకారాన్ని 21సార్లు పలికి, ఈ మకారాన్ని పలకడం వల్ల నాభి నుంచి తలవరకు కదలిక జరిగి మనసుకు ప్రశాంతతను కలుగచేస్తుందని తర్వాత శ్వాస తీసుకోవడం శ్వాస విడిచిపెట్టడం ఇలా 14 సార్లు చేయాలని, శ్వాస తీసుకునే సమయంలో మంచి ఆలోచనలు తలుచుకోవాలి అని శ్వాస విడిచి పెట్టేటప్పుడు చెడు ఆలోచనలు విడిచిపెట్టాలని, మన నుదుటి మధ్య భాగంలో ఏకాగ్రత నుంచి ఎటువంటి ఆలోచనలు రాకుండా మెదడును ప్రశాంతంగా ఉంచి తరువాత అరచేతులను బుద్ధి కళ్ళు భాగంపై పెట్టి ఆ కళ్ళతో అరచేతులను చూడాలని ఈ విధానముగా రోజుకు పదిహేను నిమిషాల పాటు 49 రోజులు పాటిస్తే మనకు ప్రాణాయుమ ప్రక్రియ ద్వారా ఆక్సిజన్ ను శరీరంలో నింపుట ద్వారా శారీరక, అనేక రుగ్మతలను నయం చేసుకోవచ్చు అని మానసిక ఆరోగ్యం, ప్రశాంతత కలుగుతుందని విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టడానికి బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డి. బ్యూలా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా మార్గాన్ని అనుసరించి ఆరోగ్యంగా తయారయ్యే ఆరోగ్య భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఇటువంటి యోగా అవగాహన సదస్సులు కళాశాలలో నిర్వహించడం వల్ల విద్యార్థిని,విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. ఈ యోగాపై అవగాహన సదస్సులో విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు, బి.వి.రమణ, యు.ఎల్. ఎన్.కుమార్, రాణా ప్రతాప్ సింహ, హరిణి పాల్గొన్నారు.

# కుటుంబానికి భరోసానిచ్చిన యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్

- చేజర్ల నాగ ప్రశాంతికి 50 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన యాక్సిస్ బ్యాంక్



**నందిగామ,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** స్థానిక రైతు పేటలో గల యాక్సిస్ బ్యాంక్ ద్వారా యాక్సిస్ మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ క్లైమ్ 50 లక్షలు చెక్కును యాక్సిస్ బ్యాంకు క్లస్టర్ హెడ్ బి. హెచ్. వి. మురళీకృష్ణ ,బ్యాంకు మేనేజర్ షేక్ అబ్దుల్ జమీర్, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ సర్కులర్ హెడ్ కిరణ్ కుమార్, క్లస్టర్ మేనేజర్ ఐ. శ్రీనివాసరావుల చేతుల మీదగా బుధవారం చేజర్ల రమేష్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ నందిగామ పట్టణానికి చెందిన చేజర్ల రమేష్ అనుకోకుండా గత నెల ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మరణించాడు. సంవత్సరం క్రితం నందిగామ యాక్సిస్ బ్యాంకు నందు 56 వేల రూపాయలతో సంవత్సరం ప్రీమియం యాక్సెస్ మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ చెల్లించాడు. ఈరోజు ఆ ఇన్సూరెన్స్ తన కుటుంబానికి ఒక భరోసాగా నిలిచింది అని పేర్కొన్నారు. ఈ ఇన్సూరెన్స్ మ్యాక్స్ లైఫ్ రిలేషన్ షిప్ అసోసియేట్ జంగాల నాగరాజు ద్వారా ఆనాడు ఈ పాలసీ పై కుటుంబంతో మాట్లాడి కట్టించానని చెప్పారు. కష్టపడి కాదు ఇష్టపడి కట్టండి అని నాగరాజు వివరించారు. అనంతరం ఈ సందతరేగా క్లస్టర్ మేనేజర్ శ్రీనివాసరావు బ్యాంకు మేనేజర్, షేక్ అబ్దుల్ జమీర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రతి కుటుంబానికి జీవిత బీమా ఇన్సూరెన్స్ పాలసీ ముఖ్యమని తెలిపారు. అకస్మాత్తుగా మరణం సంభవించినపుడు కుటుంబాలకు కనీస ఆర్థిక భరోసా అవసరమని అందుకు టర్మ్ ఇన్సూరెన్స్. లైఫ్ కవర్ ఏదో ఒకటి తప్పనిసరిగా ఉండాలన్నారు. యాక్సిస్ బ్యాంక్ అందిస్తున్న ప్రత్యేక ఇన్సూరెన్స్ ప్యాకేజీలు, తక్కువ ప్రీమియం గల కుటుంబ కవర్ లాంటి ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందుకే అందరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని జీవిత బీమా ఇన్సూరెన్స్ కుటుంబాలకు రక్షణ కవచంలా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా రమేష్ భార్య చేజర్ల నాగ ప్రశాంతి మాట్లాడుతూ ఈ యాక్సెస్ మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ వల్ల ఈరోజు నా కుటుంబం ఆర్థికంగా నిలబడిందని ఈ ఇన్సూరెన్స్ లేకపోతే నా కుటుంబం ఇబ్బందులు పడేదని ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యమయ్యారు. ప్రతి ఒక కుటుంబానికి ఇన్సూరెన్స్ పాలసీ ముఖ్యమని తెలిపారు. యాక్సిస్ బ్యాంకు వారు పాలసీని ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా వెంటనే అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'శ్రీ అగస్త్య'లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు






**కాకినాడ,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** క్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకుని స్థానిక శాంతినగర్ లోని శ్రీ అగస్త్య పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను చిన్నారుల ఆటపాటలతో ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్) తెలిపారు. శ్రీ అగస్త్యలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. సేవకు, శాంతి, కరుణలకు ప్రతీక క్రీస్తు అని పేర్కొన్నారు. మతం అనేది లోకహితమని, మానవత్వాన్ని, సేవాభావాన్ని నేర్పించి ఆ దారిలో నడిపించే వారు ఆదర్శప్రాయులుగా నిలుస్తారన్నారు. క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ బృందాన్ని శ్రీ అగస్త్య పాఠశాలల కరస్పాండెంట్ ప్రత్యేకంగా అభినందించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అగస్త్య పాఠశాలల అకడమిక్ డైరెక్టర్ దొడ్డిపట్ల పల్లవి, ప్రిన్సిపాల్ వి.లక్ష్మి, సీనియర్ ఉద్యోగి అల్లుమల్లు ఏలియా, క్రిస్మస్ వేడుకల నిర్వాహకులు ఏ. పావని, బి. సువర్ణ, పి.సంధ్య, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇచ్చే గ్రామపంచాయతీ అభివృద్ధికి పన్నుల కట్టి సహకరించాలని విజ్ఞప్తి



**విస్సన్నపేట,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇచ్చే గ్రామపంచాయతీ అభివృద్ధికి సంబంధిత పన్నుల బాకీలను పెండింగ్ లేకుండా కట్టి సహకరించాలని గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ ఖజానాకు మూలాధారం పన్నులని ప్రజలకు ఆరోగ్యాన్ని అందించే గ్రామ పంచాయతీ సిబ్బంది క్రిస్మస్ పండుగ చేసుకోవడానికి సాంకేతికపరమైన ఇబ్బందుల వలన 2,85, 200 రూపాయలు, 48 వేల రూపాయలు రెండు బిల్లులు ఇంకా పాస్ కాకపోవడంతో ఇబ్బంది రావడం జరిగిందని, తాను నెలవారీ దాచుకున్న సొమ్ము అడ్వాన్స్ గా అందించడం జరిగిందని ఆమె చెప్పారు. మనమంతా ఒక కుటుంబం అని మన ఇంటి అవసరాలు తీసుకునే విధంగానే గ్రామ పంచాయతీ పన్నులు కూడా ప్రజలు అందరూ త్వరితగతిన కట్టాలని నేను కోరుకుంటున్నాను అన్నారు. గ్రామ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అందరూ క్రీస్తు మార్గంలో నడవాలి

-డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు



**తిరువూరు,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ప్రపంచవ్యాప్తంగా క్రిస్టమస్ పండుగ జరుపుకుంటున్న క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు ప్రభువైన ఏసుక్రీస్తు జననం ప్రపంచ శాంతికి నిర్వచనం సర్వ మానవాళి రక్షించడానికి పరలోకము నుండి భూమి మీదికి దిగి పరలోక రక్షణ అనే బహుమానమును మనందరి కొరకు తీసుకువచ్చిన ప్రభువైన ఏసుక్రీస్తు ఆయన బోధనలు ఆయనలో ఉన్న శాంతి సమాధానము కరుణ దయ మనందరికీ కలగజేసిన కరుణామయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు మనమందరము ఆయన చూపిన మార్గముల నడిచి మనకు ఆయన ఇచ్చిన శాంతి సమాధానం అందరికీ పంచుదాము జయకృష్ణ హాస్పిటల్ అధినేత ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు ఎండి జనరల్ ఫిజిషన్



**ప్రత్యేక అవసరాల మానసిక దివ్యాంగుల సేవలో అద్వితీయంగా అభినందన అందుకుంటున్న"అనురాగ్" డాక్టర్ రామ్ ను బ్రహ్మకుమారీస్ , సోషల్ సర్వీస్ వింగ్ వారు ఇటీవల సైలెన్స్ రిట్రీట్ సెంటర్, హైదరాబాద్ నందు జ్ఞాపిక మరియు శాలువ తో సన్మానిస్తున్న చిత్రం**

–హైదరాబాద్,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :

## ఆకట్టుకున్న ఆలిండియా క్రాఫ్ట్స్ మేళా, ప్రదర్శించిన ఉత్పత్తులు, సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,డిసెంబర్ 24 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో నిర్వహిస్తున్న అల్ ఇండియా క్రాఫ్ట్ మేళ లో ఆర్టిఫిషల్ జెవెల్లేరు,ఉత్తరప్రదేశ్ ఇత్తడి విగ్రహాలు,శ్రీకాళహస్తి చెక్క విగ్రహాలు,బొమ్మలు,చత్తీస్గర్ద్ వెదురు బుట్టలు,కొండపల్లి బొమ్మలు,ఢిల్లీ బెడ్ షీట్స్,చెందేరి, మూంగా,తస్సార్, భాగల్పూరి సిల్క్,లెనిన్ సిల్క్, పుల్కారి,లక్క బ్యాంగిల్స్, బెంగాల్ సారీస్,మధుబని పెయింటింగ్,పటచిత్ర పెయింటింగ్ ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకుంటున్నవి. బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ వారు పంపించిన హర్యానా రాష్ట్రానికి చెందిన జానపద నృత్యం ఫాగ్ మరియు ఘుమార్ నృత్యం,మరియు సిద్ది ధమాల్ నృత్యం అలరించాయి.పద్మకల్యాణ్ ఆధ్వర్యం లో శంభు కింకిణి నృత్యోత్సవం లో డాక్టర్ సమీరా కోసెర్ బృందం కథక్ నృత్య ప్రదర్శన మరియు డాక్టర్ కిరణ్మయి బోనాల బృందం మోహన వంశి నృత్య రూపకం ఎంతగానో అలరించింది.కళాకారులందరికి పద్మ కళ్యాణ్ సత్కరించారు.

## నమ్మకంతో గెలిపించారు మీ నమ్మకాన్ని మమ్ము చేయకుండా మీ సేవకురాలుగా పని చేస్తా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వేపలగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోనీ వేపలగడ్డ గ్రామం నందుగత 5బి6 నెలలుగా గ్రామస్థులందరికి అనునిత్యం ఉపయోగపడే నీటి వసతికి సంబందించిన మోటార్ పాడైపొయి తీవ్ర ఇబ్బందులకు గురవుతుండగా........తన పంచాయతీ ప్రజల నిత్యవసరాలదృష్ట్యా నీటి సరఫరాకు సంబంధించిన మోటార్ మరమ్మత్తులను స్థానికుల సహకారంతో తక్షణమే చేపట్టి ప్రజాపాలనకు నాంది పలికిన వేపలగడ్డ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి "బొల్లి నిరోషా ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొర్ర రాములమ్మ , వార్డు సభ్యులు కుంజా పార్వతమ్మ , వర్స రమణయ్య , వర్స వరలక్ష్మి , తాటి సరోజినీ , మరియు గ్రామ పెద్దలు వర్స రాజు మరియు తాటి రామారావు కుంజా సమ్మయ్య మరియు స్థానిక యువత మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గోన్నారు

## అధైర్య పడకండి 32 నెలల్లో మన ప్రభుత్వం వస్తుంది .. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ ఈ..విజయం ఎంతోమంది అకుంఠిత దీక్షకు సాక్ష్యం గెలవాలన్న తపనతో.. పార్టీ కోసం కసిగా పనిచేసిన ఎంతోమంది శ్రమఫలితం ఈ..విజయం..పిన్నపాక నియోజకవర్గం లో ఉన్న స్థానిక ఎమ్మెల్యే సర్పంచికి ఎక్కువ ఎమ్మెల్యేకి తక్కువ అనే విధంగా పరిపాల ఉందని ఎదవ చేశారు పొద్దున లేస్తే ఇసుక తోలుకోవడమే తప్ప ప్రజలపై దృష్టి పెట్టి ప్రజల కష్టసుఖాలు పాలుపంచుకునే సమయం కూడా లేకుండా తన భజన బృందంతో తనకు వత్తాసు పలుకుతున్న మాఫియాకు వత్తాసు పలుకుతూ పబ్బం గడుపుతున్న స్థానిక ఎమ్మెల్యే రాబోవు రోజుల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు 32 నెలల్లో రాష్ట్రంలో మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా మన పార్టీనే అధికారం లోకి వస్తుంది. పార్టీ కోసం అంకుటిత దీక్షతో పనిచేయండి మీకోసం నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటా.... పార్టీ శ్రేణుల కష్టాలను పినపాక నియోజకవర్గ కాంపౌండ్ వాల్ దాటనివ్వను. అశ్వాపురం మండల సమీక్ష సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారాస అధ్యక్షులు మరియు పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్ పి సి వేతనాలు ఇవ్వాలి...



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్ పి సి వేతనాలు ఇవ్వాలని కోరుతూ సిఐఎల్ (కోల్ ఇండియా లిమిటెడ్) కలకత్తాలో వినతిపత్రం ఇచ్చిన ఐఎఫ్టి యు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో పని చేస్తున్న 35,000 మంది కార్మికులకు కూడా హెచ్పిసి వేతనాలు ఇవ్వాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్ సి సి డబ్ల్యూ యు) ఆధ్వర్యంలో కలకత్తా సిఐఎల్ ఆఫీస్ నందు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏ వెంకన్న గోదావరి లయ బొగ్గు గాని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్యలు మాట్లాడుతూ తెలంగాణ సింగరేణిలో సిఐఎల్ ఇచ్చిన జీవోలను వేతనాలను సర్కిలర్ ని అమలు చేస్తున్న సింగరేణి యాజమాన్యం తెలంగాణ సింగరేణిలోని కాంటాక్ట్ కార్మికులకు హెచ్ పి సి వేతనాలను ఎందుకు అమలు చేయడం లేదో కార్మికులకు చెప్పాలని వారు అన్నారు.2012 అక్టోబర్లో జరిగిన జె బి సి సి ఐ సమావేశంలో తీర్మానం చేసిన ఇప్పటివరకు సింగరేణి లో జే బి సీసీఐ వేతనాలు అమలు కావడం లేదని కనీసం సిఐఎల్ కూడా వాటి గురించి పట్టించుకోవడంలేదని తక్షణమే దీనిపై దృష్టి సారించి పెరిగిన ధరలకు అనుగుణంగా తమ జీవితాలను కోల్పోతున్న కార్మిక వర్గం కోసం తెలంగాణలో ప్రత్యేకంగా సింగరేణి విభాగం పై దృష్టి సారిస్తారని వారన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ సీనియర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మానందం,జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర నాయకులు ఈ నరేష్,ఎస్సి సి డబ్ల్యు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరావు యన్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సింగర్ గ్రాండ్ ఫినాలేలో 15 మంది పోటీదారులు

● జనవరి 4 న ఏఎస్‌టీ సూపర్ సింగర్ పోటీ గ్రాండ్ ఫినాలే ● రెండో ఆడిషన్‌లో ఉత్సాహంగా పాల్గొన్న పోటీదారులు





**హైదరాబాద్ : డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏఎస్‌టీ సూపర్ సింగర్ పోటీ గ్రాండ్ ఫినాలే 2026 జనవరి 4న జరగనుంది. ఈ గ్రాండ్ ఫినాలేలో మొత్తం 15 మంది పోటీదారులు పాల్గొననున్నారు. బుధవారం నిర్వహించిన రెండో ఆడిషన్‌లో 45 సంవత్సరాలు, అంతకు పైబడిన వయస్సు గల మొత్తం 34 మంది మహిళలు, పురుషులు పాల్గొన్నారు. వీరిలో 18 నుంచి 45 సంవత్సరాల వారి నుంచి 5 మంది, 45 సంవత్సరాలకు పైబడిన వారి నుంచి 10 మందిని గ్రాండ్ ఫినాలేకు ఎంపిక చేశారు. 18 నుంచి 45 సంవత్సరాల వారిలో కనక పిట్టి, ప్రశాంత్ దేవ్ గుప్తా, రోహన్ అగర్వాల్, సందీప్ అగర్వాల్ వికాస్ అగర్వాల్ ఉన్నారు. 45 సంవత్సరాలకు పైబడిన వారిలో అమిత్ అగర్వాల్, అనూప్ అగర్వాల్, అశోక్ బన్సల్, దీపక్ అగర్వాల్, మాణిక్ లాల్ అగర్వాల్, నిధిష్ సింఘల్, శిఖా అగర్వాల్, ఉమేష్ అగర్వాల్, విశాల్ అగర్వాల్ విశ్వనాథ్ అగర్వాల్ ఎంపికయ్యారు. తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షుడు రూపేష్ అగర్వాల్, కార్యదర్శి వికాస్ కేశన్, ఖజానాదారు అంచల్ గుప్తా, సహ కార్యదర్శి డా. సీమా జైన్, నిర్వహణ కమిటీ చైర్మన్ డా. దిలీప్ పంసారి, వైస్ చైర్మన్ మహేంద్ర అగర్వాల్ తదితరులు మహారాజ్ శ్రీ అగ్రసేన్ జీకి పూజాలు చేసి రెండో ఆడిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సమాజ పదాధికారులు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపి విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రధాని మోడీ ప్రజారంజక పరిపాలనతో బిజెపిలో చేరుతున్న వివిధ పార్టీల శ్రేణులు

### కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 24 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ నగర్ కు చెందిన కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్,రమేష్, నరేష్, రాజు,రమేష్,తనయ, శైలు,ఎం ఆంజనేయులు,భీమ్ రాజు, ఆంజనేయులు,శ్రీను, గణేష్,మహేష్,శిరీష్,మురళి, నరసింహా,ఎలయ్య ,వెంకటేష్, రాజు,హనుమంతు గచ్చిబౌలి డివిజన్ లో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో కార్పొరేటర్ కార్యాలయం లో బీజేపీ పార్టీలో చేరారు.వారికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బీజేపీలో చేరుతున్నారని తెలిపారు.గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే చేసి చుపించిందని పేర్కొన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ప్రజా సంక్షేమం,అభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీని ఎదుర్కొనే సత్తా ఏ పార్టీకి లేదని అన్నారు.బీజేపీ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం తప్పక లబిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి, కేశవ నగర్ అధ్యక్షులు లక్ష్మణ్ సీనియర్ నాయకులు రాజు, శ్రీను,యాదయ్య ,స్థానిక నేతలు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రేమ ప్రవక్త పుట్టిన రోజు.... క్రీస్తు జన్మించిన శుభ దినం ...



ప్రపంచంలో దాదాపు అన్ని దేశాల్లో ములు జరుపుకునే పండుగలలో క్రిస్టమస్ ఒకటి. మానవ చరిత్రలో నూతన శడానికి వాంది పలికిన సంఘటనలు క్రిస్మస్ క్రీస్తు జన్మించిన శుభదినం డిసెంబర్ 25 క్రిస్మస్ గా పరిగణిస్తాం. ఈ విషయాన్ని ఎలాంటి సందేహం లేకుండానే కొందరు నమ్ముతారు. మరికొందరు డిసెంబర్ 26 న జన్మించాడా ? అనే సందేహాన్ని వ్యక్తపరుస్తున్నారు. దేహాలలో సత్యం ఉంది. ఎందుకంటే ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించాడన్నది సత్యం. అయితే ఏ సంవత్సరంలో ఏ నెలలో, ఏ రోజున అనే విషయాలు ఖచ్చితంగా తెలియవు. అలాంటప్పుడు క్రీస్తు తడం ఎప్పుడు, మొదలవుతుంది? డిసెంబర్ 25 క్రీస్తు జన్మించ లేదా? అనే ప్రశ్నల ఉదయిస్తాయి. అదెలా ఉంచితే క్రిస్మస్ పండుగకు సంబంధించి కొన్ని ప్రత్యేక ఆచారాలు అలవాట్లు ఉన్నాయి. క్రీ.శ. 3వ శతాబ్దానికి ముందు క్రిస్మస్ పండుగను జరుపుకున్నట్లు సాక్షాధారాలు లేవు. సంవత్సరాలు గడిచి, భక్తి విశ్వాసం పెరిగేకొద్ది మాత్రమే ఈ చారిత్రక విషయాన్ని పండుగగా తీర్చిదిద్ది, తద్వారా భక్తిని పెంపొందించడానికి ప్రయత్నించాలని తెలుస్తుంది, ప్రేమ ప్రవక్త పుట్టిన రోజు.. ప్రపంచంలో దాదాపు అన్ని దేశాల్లో ప్రజలు జరుపుకునే పండుగలలో క్రిస్టమస్ ఒకటి. మానవ చరిత్రలో నూతన శకానికి నాంది పలికిన సంఘటన క్రిస్మస్, క్రీస్తు జన్మించిన శుభదినం డిసెంబర్ 25న పరిగణిస్తాము. క్రీస్తు జననం అది పాలిస్తావా దేశం. స్వకీము అన్నమ్మ అనే దంపతులు ఉన్నారు. చాలా. సంవత్సరాలడు వీరిడి ఒకగా రూతురు జన్మించింది. ఆమె పేరు మరియమ్మ తల్లిదండ్రుల మాదిరి ఎంతో భయభక్తులున్న బాలిక సంవత్సరాలు గడిచాయి. యౌవనప్రాయం వచ్చింది. ఇంట్లో ఏకాంతంగా ఉన్న సమయంలో ఆమె ఊహించినది జరిగింది. అరే దేవదూత వచ్చి నీవు పవిత్రాత్మ శక్తిదే గర్భము ధరించి కుమారిడిని కంటావు. ఆయన తమ ప్రజలను వారి పాపాల నుండి రక్షించును. గర్భము ధరించి నువ్వు మాసాలు మూసి క్రీస్తుకు జన్మనిచ్చింది ఇది చారిత్రాత్మక సంఘటనలో గుర్తు చేసుకున్నది క్రిస్టమస్ పండుగ క్రీస్తు పుట్టుకతో పుట్టుకతో క్రీస్తు శకం ఆరంభమైంది క్రీస్తు జననానికి క్రీస్తు శకం ప్రారంభానికి సంబంధించి ప్రతిపాదించిన పండితులు దైవం ఐతే ఆయన అంచనాలకు బాగా సంవత్సరాలు తేడా వచ్చిందని తర్వాత వారి గ్రహించారు. క్రిస్టమస్ పండుగ జరుపుకుంటూ ప్రారంభమైనప్పటి నుండి క్రైస్తవులు వారి జీవితాలలో ఆలయాలలో గృహాలలో క్రిస్టమస్ గురించి సందేశాన్ని బహిరంగంగా ఆచర వ్యవహారాలకు శ్రీకారం చెప్పారు. ఈ ప్రక్రియలు క్రైస్తవ మంచివి అని అనుకున్నా విషయాలను రక్షణ పెట్టగా కొన్నిటిని క్రైస్తవ సంప్రదాయాలు రూపొందించారు ఈనాడు ఉన్న క్రైస్తవాచారాలు హఠాత్తుగా ఒక దేశంలో ఒక రోజులలో ఆవిర్భవించినవి కాదు. క్రిస్టమస్ గురించి అవగాహన పెరిగే కొద్దీ నూతన ఆచారాలు వచ్చేయి. రాత్రులు వెలుగు కోసం చలి మంటలు వేసుకునే అలవాటు ఉండేది. ఈ అలవాటు క్రిస్టమస్ పండుగ నాడు ప్రత్యేకంగా ప్రారంభించే వారు రోజులు గడిచేకొద్దీ నాగరికతలు మార్పు వచ్చు కొద్ది మంటలు వేస్తే బదులు ప్రత్యేకంగా తయారు చేసిన నూనె దీపాలు లేక మైనపు వత్తులు క్రీస్తు జగతికి జాతి జ్యోతి ఇంటికి వెలుగు అని శ్వాసాన్ని వెలిగిస్తారు. అదే విధంగా ఆధార్లను దీపాల విద్యుత్తులతో అలంకరించే ఆచారం అమెరికన్ క్రైస్తవుల నుంచి వచ్చింది. అందుకే క్రిస్మస్ రోజు గృహాల్లో దేవాలయాల్లో విద్యాలయాల్లో సముద్రంలో అన్ని వెలుగులతో విరజిమ్ముతుంటాయి. అంతర్గ ఆనందము అందరికీ చూపే మార్గం. క్రిస్టమస్ దరువు చెట్లు. క్రిస్టమస్ రోజున చెట్లు ఉండే ఆచారం జర్నీలో రూపుదిద్దుకుంది. తరువాత అన్ని దేశాలు 1987 ఫ్యాన్స్ లో 1861 ఇంగ్లాండ్ లో. చేసే వ్యాప్తిచింది. క్రీస్తు శకం నుంచి ఆ చెట్టును పలు విధాలుగా అలంకరించే అలవాటు వచ్చింది. నేను పడుకుంటున్నాను ఈ చెట్టును పరిశీలిస్తే చిన్నగంటలు జారిపోగులు నక్షత్రం విద్యుత్ బల్బులు చిన్నవి రంగురంగుల బల్బులు గ్రీటింగ్ కార్డులు నూతనైనవి కనిపిస్తాయి.సృష్టి ఆరంభంలో పాపానికి నాయకత్వానికి దారి తీసిన యాపిల్ చెట్టు కాక పవిత్రులు నిత్యం జీవితమిచ్చే చెట్టు. పసువుల పాక క్రిస్మస్ నాటి మరో ముఖ్యమైన ఆచారం పశువుల పాక క్రీస్తు పేదవానిగా పేదల మధ్య ప్రతి సామాన్య ప్రపంచంలో జన్మించాడు అన్న విషయాన్ని పశువుల పాక బోధిస్తుంది. తొట్టిలో పురుషుని బాల యేసు దేవదూతలు (పక్షుల రెక్కతో కూడిన మానవ పోలిక). ఏసేణులు తూర్పు దేశపు జ్ఞానులు (ముగ్గురు) వారి డెల్ వంటేలు వంటలు ఆచరించవచ్చున్న గోరెలు గొర్రె పిల్లలు చారిత్రిక సంఘటనను మరోసారి ప్రదర్శించటానికి మాత్రమే దాదాపు అయితే ప్రతి క్రైస్తవ గృహంలో పశువులపాక క్రిస్టమస్ రోజున మనకు దర్శనమిస్తుంది క్రిస్టమస్ ఆచార వ్యవహారాల మత ప్రతి వందనకు ఆచరిస్తే చాలదు. ఘనంగా జరుపుకుంటే సరిపోయినట్టేనా? కానే కాదని ఈనాడు సంఘం దుస్థితి హెచ్చరిస్తుంది. నీతి మాటలు స్వార్థం గోతిలో పడి పాతుకుపోయిన్నాయి. చూపాయి. కుల వ్యాకులతో మతమ ఔడత్వం. మనసు మొహాన్ని తానును ధనానికి, భక్తి భుక్తి కి అమ్ముడు పోయింది. దేవుడు ఏసుక్రీస్తు రూపంలో తన ప్రేమలో మానవోద్ధరణకు మానవ వికాసానికి పెంచినట్లు మనం కూడా మన ప్రేమను అందరి శ్రేయస్సు వినియోగించాలన్న బాధ్యతను క్రిస్టమస్ వేడుకలు గుర్తు చేస్తున్నా సత్యాన్ని గ్రహించాలి. ఆచరించాలి.



**- పాతర్ల రమేష్. సీనియర్ జర్నలిస్ట్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి.**

వార్తా ప్రభ

# హైదరాబాద్

## వైభవంగా సత్య సాయి రథయాత్ర



**హైదరాబాద్ :డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సత్య సాయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మల్కాజ్ గిరి సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ మల్లికార్జున నగర్ హనుమాన్ పేట్ జ్యోతి నగర్ ప్రధాన కూడళ్ళలో బాబా రథయాత్ర అంగరంగ వైభవంగా సాగింది ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు బాబా భక్తులు రథయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందరేంగా బాబా చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ యాత్ర మల్కాజ్ గిరి లోని సఫిల్ గూడ, సాయి నగర్, ఉత్తమ్ నగర్, మల్లికార్జున నగర్, హనుమాన్ పేట మీదుగా సాగింది. ఈ రథయాత్రలో బాబా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు



**కూకట్ పల్లి,డిసెంబర్ 24(వార్తాప్రభ):** శేర్లింగంపల్లి నియోజకవర్గం 121 డివిజన్ పరిధిలోని దిన బంధు కాలనీ ఇండియన్ పెట్రోల్ బంక్ శివాలయం ముందు చికెన్ షాప్ ఏర్పాటు చేయడంతో ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై స్థానిక భక్తులు పలుమార్లు ఆ చికెన్ షాప్‌ను అక్కడి నుంచి తొలగించాలని కోరినప్పటికీ సంబంధిత వారు పట్టించుకోలేదు.ఈ విషయం తెలుసుకున్న భక్తులు బీజేపీ 121 డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్ కి ఫోన్ ద్వారా సమాచారం అందించారు.వెంటనే స్పందించిన బీజేపీ నాయకులు సంఘటనా స్థలానికి చేరుకుని జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి ఫిర్యాదు నమోదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్, రాజిరెడ్డి,గోవర్ధన్ చారి, మహిళలు,కవిత,రజిని సాయికుమార్, నర్సింగ్,కిషన్, మహేందర్ రెడ్డి,రవికుమార్,కుమార్, యాదగిరి,సునీల్, సుభాష్, శంకర్, మహేందర్,శ్రీకాంత్, రమేష్, వెంకట్, శ్రీశైలం, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## సజ్జాపూర్ ఘటనపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ విచారణ

*30న సివిల్ రైట్స్ డే నిర్వహించాలి*
*ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య?*
*సామాజిక సమానత్వం కోసం కమిషన్ కట్టుదిట్టమైన చర్యలు*

**సంగారెడ్డి డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఎస్సీ కుటుంబంపై దాడి ఘటనపై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు రాంబాబు బుధవారం గ్రామాన్ని సందర్శించి సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టారు.సజ్జాపూర్ గ్రామానికి చెందిన బేగరి రాములు ఇంటి షెడ్డు కూల్చివేసిన ఘటనపై బాధిత కుటుంబాన్ని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ ఘటనను పూర్తిగా అగ్రవర్ణాల దాడిగానే భావిస్తున్నామని కమిషన్ చైర్మన్ పేర్కొన్నారు.బాధితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ ఘటనపై ఇప్పటికే ఆరుగురిపై కేసులు నమోదు అయ్యాయని పోలీసు అధికారులు తమకు తెలిపారని అన్నారు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, చట్టప్రకారం తప్పనిసరిగా శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని కమిషన్ ఆదేశించింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామంలో శాంతి భద్రతలు కట్టుదిట్టం చేయాలనిఅధికారులకు ఆయన సూచించారు.ఈ ఘటనను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని, సామాజిక సమానత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు.గ్రామాలలో నివసించే ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి, శాంతియుత వాతావరణంలో జీవించాలని కమిషన్ చైర్మన్ కోరారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఈనెల 30వ తేదీన సజ్జాపూర్ గ్రామంలో సివిల్ రైట్స్ డేను అధికారికంగానిర్వహించాలని జిల్లాయంత్రాంగాన్ని ఆదేశించారు. సివిల్ హక్కుల ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా సామాజిక సమానత్వం, న్యాయ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెరగాలని తెలిపారు.అంతకుముందు కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబు, కోహిర్ మండల కేంద్రంలోని సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలుర, బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహాల పరిసర ప్రాంతాలను పరిశీలించి, భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్నదీ లేదీ వివరంగా ఆరా తీశారు. మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. చదువుపై దృష్టి సారించి, పదో తరగతిలో జిల్లాకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని అధికారులకు సూచించారు

# ఎడిటోరియల్

## వైసీపీ కంచుకోటను పంచుకుంటున్నారా ?

వైసీపీకి ఉత్తరాంధ్రాలో కంచుకోటగా కొన్ని సీట్లను చెబుతారు. అయితే 2024 ఎన్నికల్లో ఆ కంచుకోటలూ కరిగిపోయాయి. మొత్తం 34 అసెంబ్లీ సీట్లకు గానూ రెండు అంటే రెండు మాత్రమే వైసీపీకి దక్కాయి. అవి కూడా ఏజెన్సీ ఏరియాలో మాత్రమే. ఆ విధంగా వైసీపీ పరువు ఎంతో కొంత నిలిచినా మైదాన ప్రాంతాలలో కీలక జిల్లాలలో ఉనికి లేకుండా పోయింది. ఇదిలా ఉంటే ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నం వైసీపీకి కంచుకోట లాంటి సీటు. అక్కడ నుంచి వైసీపీ 2014 ఎన్నికల్లో అలాగే 2019 ఎన్నికల్లో వరుసగా గెలిచింది. ఇక 2024 లో ఓడినా బాగానే ఓట్లు వచ్చాయి. దానికి కారణం వైసీపీలో ఉన్న దివంగత నేత మాజీ ఎంపీ పాలవలస రాజశేఖరం కుటుంబానికి అక్కడ గట్టి పట్టు ఉండడమే. అయితే 2024 ఎన్నికల తరువాత పాతపట్నంలో వైసీపీ పరిస్థితి ఏమిటి అన్నది ఇపుడు చర్చగా ఉంది వైసీపీలో వర్గ పోరు పాతపట్నంలో ఉంది అని అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్ని వర్గాలను కలుపుకుని పోవడం లేదని 2019 నుంచి 2024 మధ్యలో అనేకసార్లు పార్టీ నేతలు అధినాయకత్వానికి విన్నవించుకున్నారు. అయినా సరి చేయలేకపోయారు. దాంతోనే చివరికి ఓటమి సంభవించింది అని అంటున్నారు. అంతే కాదు హీరమండలం ఉంచి శాంతి కుమారుడు జెడ్పీటీసీ గా పోటీ చేస్తే వర్గ పోరే ఓడించింది అని అంటున్నారు అయినా పార్టీ సర్దుకోకపోవడంతో టోటల్ గా సీన్ మారింది ఇక 2024 ఎన్నికల్లో టీడీపీ అక్కడ నుంచి భారీ విజయం నమోదు చేసింది. అది కూడా దాదాపుగా పదిహేనేళ్ళ తరువాత కావడంతో ఆ పార్టీ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కూటమి అంతా ఐక్యంగా పనిచేయడం వల్లనే అది వీలు పడింది. ఇక పాతపట్నంలో కొత్త అభ్యర్థిగా స్థానిక బిగ్ షాట్ అయిన మామిడి గోవింద రావుని తెర పైకి తెచ్చి సక్సెస్ కొట్టారు. అప్పటిదాకా టీడీపీకి పెద్ద దిక్కుగా ఉన్న కలమట కుటుంబాన్ని కాదని ఈ నిర్ణయం తీసుకున్నా ఫలితం మాత్రం సానుకూలం అయింది. ఇపుడు చూస్తే మామిడి గోవిందరావు ఎమ్మెల్యేగా తన స్థానాన్ని పటిష్టం చేసుకుంటున్నారు. ఆయన గట్టిగా జనంలో తిరుగుతున్నారు. అంతే కాదు వైసీపీని వీక్ చేయడానికి ఆపరేషన్ ఆకర్ష్ ని కూడా తెర మీదకు తెచ్చారు. దాంతో తాజాగా జగన్ బర్త్ డే వేళ పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజా ప్రతినిధులు అంతా టీడీపీలోకి వెళ్ళి జాయిన్ అయిపోయారు. ఇది వైసీపీకి పెద్ద దెబ్బగా చెబుతున్నారు. మరో వైపు జనసేన కూడా ఎక్కడా తగ్గడంలేదు. ఆ పార్టీ వచ్చే ఎన్నికల్లో ఈ సీటుని కోరాలని చూస్తోంది. దాంతో ఆ పార్టీకి చెందిన ఒక మహిళా నేత జోరు చేస్తున్నారు. ఆమె భర్తకు నామినేటెడ్ పదవి దక్కడంతో ఆయన కూడా తన అధికారాన్ని ఉపయోగించి వాఇసీపీ నేతలను ఆకట్టుకుంటున్నారు. దాంతో రెడ్డి శాంతి నాయకత్వ పోకడల పట్ల విముఖంగా ఉన్న వారు జనసేన వైపు మళ్ళుతున్నారు. ఇలా రెండు వైపుల నుంచి వైసీపీ జనాలను లాగేస్తున్న నేపథ్యంలో వైసీపీ ఎలా తట్టుకుంటుంది అన్నది చర్చగా ఉంది. ఆ మధ్యన వైసీపీ అధినాయకత్వం రెడ్డి శాంతిని పిలిపించి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయమని సూచించింది. మరి పరిస్థితిని ఎప్పటికపుడు అంచనా వేస్తున్న హైకమాండ్ ఎన్నికల వేళకు ఏమి నిర్ణయం తీసుకుంటుంది అన్నది కూడా చర్చగా ఉంది. మొత్తానికి పాతపట్నంలో కొత్త రాజకీయం అయితే రంజుగా సాగుతోంది అని అంటున్నారు

## తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పేరాబత్తుల రమణ నియామకం



**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 24,(వార్తా ప్రభ ప్రతినిధి):** తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం చిట్టినగర్ ప్రాంతానికి చెందిన పేరాబత్తుల వెంకటేశ్వరరావు (రమణ) నియమితులయ్యారు. ఆయన కొద్ది కాలం క్రితం వరకు స్థానిక 48వ డివిజన్ అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీకి విశేష సేవలను అందజేశారు. తెలుగుదేశం పార్టీ పరంగా అనేక ప్రజాహిత సేవా కార్యక్రమాలను నిర్వహించి డివిజన్ ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. కాగా తన నియామకం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ, తెలుగుదేశం నాయకులు కె. నాగుల్ మీరా ,బుద్ధ వెంకన్న లకు రమణ కృతజ్ఞతలు తెలియజేశారు. వారి ఆదేశాల ప్రకారం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కాగా రమణ నియామకం పట్ల ఆయనకు పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెద్దయ్య చురుకైన సూచనలు



దయాదృష్టి గలవాడు
పేదోళ్లకు స్నేహితుడు
ఒక్కింత దాతృత్వము
వారిపై చూపువాడు
దౌష్ట్యమును విత్తువాడు
కీడు అను పంట కోయును
చెప్పుడు మాటలు వినువాడు
ఖచ్చితంగా చెడిపోవును
కోపచిత్తునితో చెలిమి
అత్యంత హానికరము
అట్టి వాని పరిచయము
చేయును మనసుకు గాయము
ఓర్వలేని వానితో
చేయొద్దు సహవాసము
ఎదుగుదలకు అవరోధము
హరించును ఆనందము

**-గద్వాల సోమన్న**

# రోడ్డు ప్రమాద (హిట్ అండ్ రన్)కేసులలో బాధితులకు ఊరట

**● సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు హిట్ అండ్ రన్ ప్రమాద బాధితులకు నష్టపరిహారంఅందేలాగా చేయడంలో కీలకంగా వ్యవహరించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ● ఇప్పటి వరకు మొత్తం 238 కేసులలో 247 మంది బాధితులకు 2 కోట్ల రూపాయలు నష్ట పరిహారం అందజేత ● కృషి చేసిన అధికారులను మరియు సిబ్బందిని అభినంధించిన పోలీసు కమిషనర్ ● వీరిలో రోడ్డు ప్రమాదం మరణించిన 51 కుటుంబాలకు 2 లక్షల చొప్పున, గాయపడిన 196 మందికి 50 వేల రూపాయల చొప్పున అందజేత.**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగర చరిత్రలోనే ఎప్పుడూ లేని విధానం అమలు చేయడంలో పోలీసులు శభాష్ అనిపించు కొన్నారు.హిట్ అండ్ రన్ రోడ్డు ప్రమాదంలో మృతులకు గాయపడ్డ కుటుంబాలకు ఆర్థిక చేయూత అమలు చేస్తున్నారు. అలా లబ్ధిదారులకు రూ 2 కోట్లు అందించారు. ఆ వివరాలు పోలీసులు ప్రకటించారు. ఎమ్ డి.ఫారుక్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, పొట్ట చేత పట్టుకుని కుటుంభ సభ్యులతో గుంటూరు జిల్లా తాడేపల్లి వచ్చి నూడుల్స్ బండి పెట్టుకుని జీవిస్తూ గతేడాది జూన్ 9 (2024) తేదిన భార్యని తీసుకుని విజయవాడ సరుకుల కోసం వచ్చి తిరిగి వెళ్ళుచుండగా గుర్తు తెలియని వాహనం వచ్చి గుద్దుట వలన అతని భార్య రోడ్ మీద పడి దెబ్బలు తగిలి ఆసుపత్రి లో చికిత్స పొందుచు చనిపోయింది. ఎమ్ డి ఫారుక్ కి భాష రాదు. కానీ మన పోలీసు కమిషనర్ ఉత్తర్వుల మేర ఫారూక్ కు ఫోన్ చేసి నష్టపరిహారం రూ.2,00,000/- వస్తాయని చెప్పి అయన బ్రతుకు తెరువు కోసం నెల్లూరులో ఉన్న అక్కడి తహసిల్దార్ తో మాట్లాడి సంబందిత పత్రాలను వారికీ పంపి వారి నుండి క్లెయిమ్స్ ఎంక్వయిరీ ఆఫీసర్ వారికీ వారి నుండి జిల్లా కలెక్టర్ కి పంపి వారినుండి జి ఐ సి, ముంబై వారికీ పంపి త్వరితకాలంలోనే వారికీ నష్టపరిహారం రూ .2,00,000/- వారి బ్యాంకు ఎకౌంటు కి మంజూరు చేయించారు. ఈ కేసు ఒక ఉదాహరణ మాత్రమే, ఇలాంటి కేసులు సుమారు 50 కేసులు ఉన్నాయి. ఈ క్రమంలో ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ నందు ఇప్పటి వరకు 51 హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయిన వారి న్యాయపరమైన వారసులకు రూ.1,02,00,000/- లను మరియు 187 కేసులలో బలమైన దెబ్బలు తగిలిన 196 మంది భాదితులకు రూ 98,00,000/- లను మొత్తంగా రూ 2,00,00,000/- లను మంజూరు చేయించి భాధితులకు అండగా నిలిచిన పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోనే ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ ను ప్రధమ స్థానంలో ఉంచారు.రోడ్డు ప్రమాదాల్లో నిందితుడుని గుర్తించలేని హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు సుప్రీంకోర్ట్ ఉత్తర్వుల మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో జి ఐ సి వారి ద్వార నష్ట పరిహారం అందిస్తోంది. బాధిత కుటుంబాలకు న్యాయం చేకూర్చే దిశగా పోలీస్ మరియు రెవెన్యూ శాఖల సమన్వయంతో పరిహార దరఖాస్తులను వేగంగా పరిష్కరిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, అవసరమైన పత్రాలను సేకరించిన అనంతరం హిట్ అండ్ రన్ పథకం కింద బాధితులకు ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నారు. ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రత్యేకంగా అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. ఇప్పటివరకు అనేక మరణాలు మరియు గాయాల కేసుల్లో పరిహారం బాధితులకు అందజేయడం జరిగింది. మిగిలిన కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాద బాధిత కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ఈ పథకం ఎంతో దోహదపడుతోందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో ఎవరూ నిర్లక్ష్యానికి గురికాకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని పోలీస్ అధికారులు స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు హిట్ అండ్ రన్ కేసుల్లో ప్రాణనష్టం సంభవించిన కేసుల్లో వారి ఆప్తులను కోల్పోయిన కుటుంబాలు ఆర్థికంగా కుదేలుకాకుండా ప్రభుత్వం అండగా నిలుస్తుందని సీఎం స్పష్టం చేశారు. అలాగే గాయపడిన బాధితులకు కూడా తగిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ చర్యల ఫలితంగా ఇప్పటికే అనేక కేసుల్లో బాధిత కుటుంబాలకు పరిహారం నేరుగా అందజేయడం జరిగింది.ఈ అంశాల్లో లో కీలక మైన పాత్ర పోషించిన ట్రాఫిక్ డి.సి.పి. శ్రీమతి షరీన్ బేగం, ట్రాఫిక్ ఏ.సి.పి. పి.రామచంద్రరావు , హెడ్ కానిస్టేబుల్ 4228 ఎన్.వి.శ్రీనివాసరావు మరియు పోలీసు కానిస్టేబుల్ 3545 వి.లీల సాయి కిరణ్ లను ప్రశంసా పత్రాలతో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ప్రత్యేకంగా అభినందించారు.

# సురక్షా కమిటీ కన్వీనర్ కె.నరసయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా మహిళా సిబ్బందికి చీరలు పంపిణీ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పోలీసు కమిషనర్ కార్యలయంలోని కానారేన్స్ హాల్లో ఎన్.టి.ఆర్.జిల్లా సురక్ష కమిటీ కన్వీనర్ కె నరసయ్య , సాయి తేజ, మెడ్ ప్లస్ మరియు నాట్కో ల ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనర్ రేట్ లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి చీరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ముఖ్య అతిదిగా పాల్గొని అంధరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ కేకు కట్ చేశారు. అనంతరం మహిళా సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు.ఈ సందరరేగా నగర పోలీసు కమిషనర్ మాట్లాడుతూ..... ముందుగా క్రైస్తవ సోధరులు అంధరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు, పండుగల ఆదర్శాలు, సిద్దాంతాలను అందరూ పాటించాలని, ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు మీరందరితో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా మరియు ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. అనంతరం సెమి క్రిస్మన్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. అదేవిధంగా సురక్ష కమిటీ కన్వీనర్ కె నరసయ్య , సాయి తేజ కన్సల్టెన్సి, మెడ్ ప్లస్ మరియు నాట్కో వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలలో సేఫ్టీ కల్చర్ తీసుకురావడమే లక్ష్యంగా చేసుకుని సురక్షా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. నగరంలో సుమారు పది వేల సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయడానికి ఈ సురక్షా కమిటీలు కీలకంగా వ్యవహరించారు, మానవ సేవే మాధవ సేవ అనే విధానాన్ని అవలంబిస్తూ మహిళా పోలీసు సిబ్బందికి ఉచిత మెడికల్ క్యాంప్ లను నిర్వహించారు. సురక్ష కమిటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే పర్యావరణ పరిరక్షణ మరియు కొండలపై నివసించే కోతులు పక్షులకు ఆహారం అందించే ఉద్దేశ్యంతో మొత్తం 70 వేల విత్తనాలను డ్రోన్ల ద్వారా కొండలపైన చల్లించడం జరిగింది. ఈ రోజు మహిళా సిబ్బందికి సురక్ష కమిటీ కన్వీనర్ కె నరసయ్య , సాయి తేజ కన్సల్టెన్సి, మెడ్ ప్లస్ మరియు నాట్కో వారి ఆధ్వర్యంలో చీరల పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , డి.సి.పి. శ్రీ కృష్ణ కాంత్ పటేల్, డి.సి.పి. శ్రీమతి కె.జి.వి. సరిత, డి.సి.పి. ఎస్.వి.డి.ప్రసాద్, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య , సురక్షా కమిటీ కన్వీనర్ కుదరవల్లి నరసయ్య , సాయి తేజ కన్సల్టెన్సి, మెడ్ ప్లస్, నాట్కో ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పురమిత్ర యాప్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించండి

**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల సమస్యలను తీర్చేందుకు రూపొందించిన ప్రత్యేక యాప్- "పురమిత్ర" ద్వారా ఇంటి వద్దనే ఉంటూ ప్రజలు తమ సమస్యను అధికారులకు తెలియ చేయవచ్చని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం శాఖాధిపతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ పురమిత్ర యాప్ పై ప్రజలందరికీ తెలియజేయాలని, వారికి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల సమస్యలను ఇంటి వద్దనే ఉంటూ యాప్ ద్వారా అధికారులకు తెలియజేయవచ్చని, అధికారులు వెంటనే స్పందించి ఆ సమస్యలను త్వరగా పరిష్కరిస్తారని ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్ ని అందుబాటులోకి తెచ్చిందని, నగర ప్రజలు ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని, పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు మున్సిపల్ సేవలు, ఫిర్యాదులు, పన్ను చెల్లింపులు, జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాలు వంటి దాదాపు 122 పురపాలక సేవలు పొందవచ్చన్నారు. సమస్యలను ఫిర్యాదుతో పాటు ఫోటోలను కూడా అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. వీది దీపాలు, చెత్త పేరుకుపోవడం, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అంశాలపై ఫిర్యాదులు, సేవల కోసం దరఖాస్తు, వాటి పరిష్కార స్తితిని తెలుసుకోవానికి ట్రాకింగ్ కూడా ఉంటుందన్నారు. ఫిర్యాదులు, సేవల పరిష్కారానికి నిర్దేశిత గడువు ఉంటుందన్నారు. ఆస్తి పన్ను నీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, డ్రైనేజి చార్జీలు, ఆస్తి పన్ను మ్యూటేషన్ ఫీజు, షాప్ లీజులు, అగ్రిమెంట్ ఫీజులు, అడ్వర్టైజ్మెంట్ ట్యాక్స్ లను యాప్ ద్వారా ఇంటి వద్ద నుండే చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే వారం నుండి వార్డ్ సచివాలయాల వారిగా ప్రజలకు యాప్ డౌన్లోడ్, వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

## పార్టీ నిర్ణయం శిరోధార్యం

**అనురాధకు శుభాకాంక్షలు**
**మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలిగా నియమితులైన గద్దె అనురాధకు టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసి, సుదీర్ఘ కాలం పార్టీకి సేవలు అందించిన అనుభవం కలిగిన అనురాధను నియమించిన చంద్రబాబు, లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. తాను కూడా పార్టీ తీసుకునే ఏ నిర్ణయం అయినా శిరోధార్యంగా భావించి, పార్టీ బలోపేతానికి తన వంతు పని చేస్తానని వెంకన్న తెలిపారు.

## యువజనోత్సవాల్లో కెయూ ప్రతిభ

**● దక్షిణాది స్థాయిలో రన్నరప్**
**● ఫోక్ డాన్స్, నృత్య పోటీల్లో ప్రథమ స్థానం**




**మచిలీపట్నం డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చెన్నై హిందూస్థాన్ విశ్వవిద్యాలయం లో నిర్వహించిన సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల యువజనోత్సవాల్లో కృష్ణా విశ్వవిద్యాలయం ప్రతిభ కనభర్ చి మూడవ రన్నరప్ గా నిలిచింది. ఈ నెల 19 వ తేదీ నుండి 23 తేదీ వరకు దక్షిణ భారత స్థాయిలో జరిగిన యువజనోత్సవాల్లో నృత్య పోటీల్లో ప్రథమ స్థానం సాధించడమే కాకుండా పదమూడు రకాల అంశాల్లో పలు బహుమతులు సాధించి సత్తా చాటారు. క్లాసికల్ వోకల్ సోలో లో ద్వితీయ బహుమతి, క్లాసికల్ పర్క్యూషన్ లో నాల్గవ స్థానం, క్లాసికల్ నాన్ పిర్క్యూషన్ లో ద్వితీయ స్థానం, లైట్ వోకల్ సోలో లో మూడవ బహుమతి, ఇండియన్ గ్రూప్ సాంగ్ విభాగం లో మూడవ స్థానం లో పొందింది. ఫోక్ ఆర్కెస్ట్రా లో నాల్గవ స్థానం, క్రియేటివ్ కోరియోగ్రఫీ లో నాల్గవ స్థానం, ఫోక్ డాన్స్ లో ప్రథమ స్థానం, వన్ యాక్ట్ ప్లే లో నాల్గవ స్థానం, స్కిట్ లో నాల్గవ స్థానం, మిమిక్రీ లో ఐదవ స్థానంలో, రంగోలి లో నాల్గోవ స్థానం సాధించడమే కాకుండా ఓవర్ ఆల్ డాన్స్ కేటగిరీలో ప్రథమ స్థానంలో నిలవడం విశేషం.దక్షిణ భారత స్థాయి అంతర్ విశ్వవిద్యాలయాల యువజనోత్సవాల్లో మంచి ప్రతిభ కనబరిచి మూడవ రన్నరప్ గా నిలిచి బహుమతులు సాధించిన కృష్ణా విశ్వవిద్యాలయం బృందం కు ఉపకులపతి ఆచార్య కె. రాంజీ, రెక్టర్ ఆచార్య ఎంవి. బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష లు అభినందనలు తెలిపారు.

## పిళ్ళా శ్రీనివాసరావును పరామర్శించిన ఎంపీ కేశినేని చిన్ని





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 24:(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం నాయకులు పిళ్ళా శ్రీనివాసరావు మాతృమూర్తి పిళ్ళా నూకమ్మ ఇటీవల మరణించగా పిళ్ళా శ్రీనివాసరావు (పి.సి)ను బుధవారం ఉదయం విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని పరామర్శించారు. ఈ సందరరేగా నూకమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. పిళ్ళా శ్రీనివాసరావు, ఆయన కుటుంబ సభ్యులను ఎంపీ కేశినేని చిన్ని ఓదార్చారు. శ్రీనివాసరావును పరామర్శించిన వారిలో కొత్త అమ్మవారి గుడి దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, బీసీ నాయకులు ఎన్ వి రావు, బాయన శేఖర్ బాబు, పోతిన వెంకట మహేష్, తెలుగుదేశం 50వ డివిజన్ అధ్యక్షులు కుప్పల గంగాధర్ రెడ్డి, 49వ డివిజన్ టిడిపి అధ్యక్షులు బడుగు వెంకన్న, నగరాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెవర సాయి సుధాకర్, కూటమి నాయకులు బొల్లి ప్రసాద్, వడిపిన రాము, ప్రభుదాస్, తదితరులు ఉన్నారు.

## భక్తులకు అనుగుణంగా రథసప్తమి ఉత్సవాలు

**శ్రీకాకుళం డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భక్తుల మనోభావాలకు అనుగుణంగా రథసప్తమి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. 'రానున్న జనవరి 25న జరుగనున్న వేడుకలను ఈసారి ఏడు రోజులపాటు రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ప్రభుత్వానికి ఇప్పటికే ప్రాతిపాదనలు పంపాం. ముందస్తు ఏర్పాట్లపై చర్చించేందుకు ఈ నెల 26న ఉదయం 10.30 గంటలకు జడ్పీ సమావేశ మందిరంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నాం.

# 'తేనె చినుకులు' బడి పిల్లల కవితలు సంకలనంను ఆవిష్కరించిన కృష్ణా జిల్లా కలెక్టర్.

**మచిలీపట్నం డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అవనిగడ్డలోని విద్యానికేతన్ యందు కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి యువి సుబ్బారావు, స్పెషల్ ఆఫీసర్ సాయిబాబు, విద్యా నికేతన్ అధినేత లకంప్రసాద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయిని ఓలేటి ఉమా సరస్వతి సంపాదకత్వంలో పురిటిగడ్డ హైస్కూలు ప్లస్ విద్యార్థులు రాసిన 'తేనె చినుకులు' బడి పిల్లలు కవితలు, పద్య సంకలనం' బుధవారం కృష్ణా జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ ఆవిష్కరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, కవిత్వం , తెలుగు భాషా పట్ల నైపుణ్యం గల సాహిత్యం, కళలు, క్రీడలు, యోగా వంటి అంశాలలో ముందు ఉండాలని అన్నారు. ఆరవ ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొన్న విద్యార్థులు రెండు రోజుల పాటు అక్కడి కవితా పద్య వ్యాస శిక్షణ పొందారు. అదే స్ఫూర్తితో రాసిన కవితలు,పద్యాలను



తెలుగు విద్యార్థులు ఓలేటి ఉమాసరస్వతి తేనె చినుకులు పేరిట పుస్తకం ను ఆవిష్కరించి విద్యార్థుల ముందుకు తీసువచ్చారు. విద్యార్థుల్లో ముఖ్యంగా యువత తెలుగు పట్ల అభిమానం చూపాలని కోరుకునే, తెలుగు భాషాభిమాని అవనిగడ్డ ఎమ్ ఎల్ ఎ మండలి బుద్ధప్రసాద్ కు ఈ పుస్తకం అంకితం ఇచ్చారు. అవనిగడ్డ అభివృద్ధికి నిత్యం కృషి చేసే శాసనసభ్యులకు ఈ పుస్తకం అంకితం ఇవ్వడం తమకు చాలా ఆనందంగా ఉందని విద్యార్థులు తెలిపారు. ఈ సందరరేగా మండలి బుద్ధప్రసాద్ విద్యార్థులు రాసిన కవితలు చదివి వినిపించగా సభికులు హర్షధ్వానాలు చేసారు. సభలోని మిగతా విద్యార్థులకు ఈ కవితలు స్పూర్తినీ కలిగిస్తాయని, కవితలు రాసిన విద్యార్థులను పలువురు అభినందనందించారు. ఈ కార్యక్రమంలో కృషా? జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు,పుస్తకం విశ్లేషకులు టి.రామలక్ష్మణా చార్యులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నాగాయలంక, అవనిగడ్డ, కోడూరు, మోపిదేవి నాలుగు మండలాల పదవ తరగతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 75వ.. ప్లాటినమ్ జూబ్లీఉత్సవాలు...

**ది. రాయినగర్ కో.ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్**



గన్నవరం, **డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 75వ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు, గన్నవరం సొసైటీ స్థాపించి 75 సంవత్సరాలు నిండిన సందరరేగా సంఘం 28 12 2025 ఆదివారం ఉదయం 10 గంటలకు టి జి వి ఎస్ గన్నవరం ఎంప్లాయిస్ కౌన్సిలర్ అసోసియేషన్ హాల్ రాయ్ నగర్ కల్యాణ మండపం నందు జరుగుతాయని మీడియా సమావేశంలో మాట్లాడుతూ బి అధ్యక్షులు పెద్ద వెంకటరత్నం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సొసైటీ స్థాపన దాని పురోభివృద్ధికి విశేష కృషి చేసిన డాక్టర్ సి ఎల్ రాయుడు, కె పెద్ద వెంకట రాయుడు గార్ల విగ్రహాల ఆవిష్కరణ అనంతరం సభ నిర్వహిస్తారని,అన్నారు. ఉపాధ్యక్షులు కంభంపాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి మన్నే సుందరరావు, సొసైటీ పాలకవర్గ సభ్యులు కాట్రగడ్డ రామచంద్ర జోషి,పెద్దు శివరామకృష్ణ పెద్దు శ్రీకాంత్, మన్నే సత్యనారాయణ, చౌదరి. తెలిపారు. ఈ సభకు గౌరవ శాసనసభ్యులు పలువురు పాల్గొంటారని, సిపిఐ క ష్ణ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, సిపిఎం కృష్ణజిల్లా కార్యదర్శి వెలగా నరసింహారావు, స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ పాలడుగు వెంకట రామ వరప్రసాద్ నాని, విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు, విశాలాంధ్ర పబ్లిక్ హౌస్ ఎడిటర్ గడ్డం కోటేశ్వరరావు, టీజీవిఎస్ గన్నవరం ఎంప్లాయిస్ కల్చరర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## డాక్టర్ పిచ్చయ్య ను సన్మానించిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘ నాయకులు.



**గిద్దలూరు, డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గిద్దలూరు మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ పిచ్చయ్య తన పదవీకాలంలో గిద్దలూరు మండల ఉపాధ్యాయులకు అనునిత్యం అందుబాటులో ఉండి విశేష సేవలు అందించారు. ఉపాధ్యాయ సమస్యలను జిల్లా నాయకత్వానికి చేరవేటంలోనూ, జిల్లా కేంద్రంలోని పనులు చేయటంలోనూ ఎంతో కృషి చేశారు. మండల కమిటీ సమిష్టి కృషితో అత్యధిక సభ్యత్వం నమోదు చేసిన మండలంగా గిద్దలూరును జిల్లాలో మొదటి స్థానంలో నిలబెట్టారు. నూతన కమిటీ ఎన్నిక సమావేశానికి హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి తదితరులు అభినందించారు. వీరి సేవలు గుర్తించి మాజీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘ నాయకులు బొబ్బడి పాండు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో బోరు ఏర్పాటు



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 24( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ సిబ్బందికి తొలగిన నీటి కష్టాలు. గత కొన్ని సంవత్సరాలుగా పోలీస్ స్టేషన్ కు సరిపడా నీటి సౌకర్యం లేకపోవడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా మహిళా సిబ్బంది మరియు కక్షిదారుల బాధలు వర్ణనాతీతం. ఇది గమనించిన ఎస్సై ఎం.ఎస్.కే. అర్జున్ పక్కనే వున్న పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో బోరు ఏర్పాటు చేసి సిబ్బందికి నీటి వసతి కల్పించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో బోర్ ఏర్పాటు చేసే పనులను బుధవారం ప్రారంభించారు. ఈ బోర్ పంపు నిర్మాణ పనులు ఏఎస్ఐ నాగేశ్వరరావు పర్యవేక్షణలో పూర్తి కానున్నాయి. కాగా పోలీస్ స్టేషన్ సిబ్బందికే కాకుండా వివిధ పనులపై స్టేషన్ కు వచ్చే కక్షిదారులకు కూడా ప్రత్యేకంగా టాయిలెట్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుకుంటున్నారు. అలాగే పోలీస్ స్టేషన్ నీటి వసతి కల్పించే విధంగా చర్యలు తీసుకున్న ఎస్సై ఎంఎస్ కే అర్జున్ కు పలువురు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు..

## కన్నీటి వేళ అండగా, బాధలో భరోసాగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

***వరుస పరామర్శలతో బిజీబిజీ***
***మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహనరావు మాతృమూర్తికి ఘన నివాళులు***





**గన్నవరం : డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల కష్టాల్లో భరోసాగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు బుధవారం నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్, గన్నవరం, ఉంగుటూరు మండలాల్లో వరుస పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొని అనారోగ్యంతో బాధపడుతున్నవారికి, విషాదంలో ఉన్న కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఈ సందరరేగా రామవరప్పాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు శ్రీమతి బొమ్మసాని అరుణ, మొవ్వ ఆంజనేయులు, మెండే అప్పారావులు అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఇదే క్రమంలో గన్నవరం మండలం, గన్నవరం టౌన్‌లో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి తులిమెల్లి ఝాన్సీ మరియు వారి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గన్నవరం ఎస్సీ కాలనీ వాసులైన వి. రత్నాకరరావు ఇటీవల పరమపదించిన నేపథ్యంలో, స్థానిక అంబేద్కర్ పార్క్ సమీపంలోని వారి స్వగృహానికి వెళ్లి దివంగతుల చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్టసమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ వరుస పరామర్శల్లో తెలుగుదేశం పార్టీకి చిరకాలంగా సేవలందించిన ప్రముఖ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామ్మోహనరావు మాతృమూర్తి, దివంగత శ్రీమతి కంభంపాటి వెంకట నరసమ్మ పరమపదించిన నేపథ్యంలో, ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లిన యార్లగడ్డ దివంగతుల చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఆమె పార్టీకి, సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ శోకసంతప్త కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన స్వర్గీయ యలమంచిలి బేబీ సరోజినీ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే కటారి రాము ఇటీవల పరమపదించిన నేపథ్యంలో వారి స్వగృహానికి వెళ్లి దుఃఖసంతప్తులైన కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ అపార నష్టాన్ని భరించే మనోధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలైనా, పార్టీ నాయకులైనా ఎవరి కష్టమైనా తనదిగా భావించి స్పందించడమే తన రాజకీయ జీవన విధానమని ఈ సందర్భంగా శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వడ్రాణం హరిబాబు, గూడపాటి తులసిమోహన్, నబిగాని కొండయ్య, జాస్తి శ్రీధర్, మున్నా రామకృష్ణ, కొల్లా ఆనంద్, అద్దేపల్లి సాంబశివరావు, కుందేటి చంద్రశేఖర్, కొండేటి వెంకటేశ్వరరావు, కలపాల కిరణ్, పట్టపు వెంకటేశ్వరరావు, కాసర్నేని రంగబాబు, బుస్సే నాగప్రసాద్, జొన్నలగడ్డ సుధాకర్, అన్నే హరికృష్ణ, తిరువీధి నరేష్, సూరిబోయిన రాంబాబు, అలిగోజీ నాగబాబు, వంగా అయ్యప్పరెడ్డి, మోర్ల నాగబాబు, పడమట రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతుల రుణాలు మంజూరు కు చర్యలు తీసుకోండి- జిల్లా కలెక్టర్



**ఏలూరు, డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల రైతాంగానికి పంట రుణాల మంజూరు ఆర్థిక స్థాయిని నిర్ణయించే సమయంలో రైతులను కూడా భాగస్వాములను చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం వ్యవసాయ అనుబంధ రంగాల పంట రుణాల నిర్ణయంపై సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రైతులు వారి పండించే పంటలకు సంబంధించి పంట రుణాల మంజూరు ఆర్థిక స్థాయిని నిర్ణయించే సమయంలో, సదరు పంట సాగుకు ఏ మేరకు ఖర్చు అవుతుంది, మార్కెటింగ్, తదితర వివరాలను వారి నుండి తెలుసుకునేందుకు వీలుగా తరవాత సమావేశంలో పంటలకు సంబంధించి ఒకొక్కరిని సమావేశానికి హాజరయ్యేలా, వారి అభిప్రాయాలూ, సూచనలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకులు గతంలో నిర్ణయించిన రుణాల స్థాయి పై వరి , ఉద్యానవన, పశుసంవర్ధకం, ఆక్వా, తదితర రైతులకు ప్రస్తుతం సాగు ఖర్చులు పెరిగిన నేపథ్యంలో 5 నుండి 15 శాతం వరకు పంట ను అనుసరించి పెంచాలని సమావేశంలో తీర్మానించారు. రైతుల అవసరాలను ముందుగానే తెలుసుకుని, వాటికి అనుగుణంగా సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సెరికల్చర్ సాగు తగ్గడంపై కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకుని, సెరికల్చర్ సాగు విస్తీర్ణం పెంచేందుకు తీసుకోవలసిన చర్యలపై నివేదిక సమర్పించాల్సిందిగా సెరికల్చర్ అధికారిని ఆదేశించారు. రుణ అర్హత కార్డులు మంజూరు చేసిన ప్రతీ కౌలు రైతుకు రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో నాబార్డ్ డిడిఎమ్ అనిల్ కాంత్, ఎల్డిఎమ్ నీలాద్రి, ఉద్యానవనాల శాఖ డిడి షాజా నాయక్, బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కుల చట్టం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 24(వార్తాప్రభ)** మద్దాయి కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు అధ్యక్షతన జాతీయ వినియోగదారుల దినోత్సవం మరియు హక్కులు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వివిధ వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు వాటి ధరలు,నాణ్యత గ్యారెంటీ,గడువు కాలం, తదితర అంశాలు గమనించి కొనుగోలు చేయాలని, ప్రతి వినియోగదారుడు తాను పొందగల హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సరైన ధరను ఎంచుకొని నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేసుకోవాలని సూచించారు జాతీయ వినియోగదారుల హక్కుల చట్టం 1986 ఖరీదైన పెట్రోల్,బంగారం కొనుగోలు చేసేటప్పుడు, నిజ జీవిత పదార్థాలలో బియ్యం, పంచదార,పచారీ సరుకులు, కొనుగోలు చేసేటప్పుడు తూకాలను గమనించాలి, మందు బిళ్ళలు కొనుగోలు చేసేటప్పుడుగడువు పరిశీలించి కొనుగోలు చేయాలని, ఏదైనా నాణ్యత లోపం గమనించిన యెడల వినియోగదారుల ఫారంలో ఫిర్యాదు చేసి తగిన న్యాయం పొందే అవకాశం ఉందని కావున ప్రతి ఒక్కరూ వినియోగదారుల హక్కుల చట్టాన్ని గురించి తెలుసుకోవాలని తెలిపారు మారుతున్న ఆధునిక కాలంలో ఆన్లైన్లో కొనుగోలు చేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆ వస్తువు యొక్క అన్ని లక్షణాలను గమనించి బిఐఎస్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్, అనుమతుందో లేదోనని గమనించాకే వస్తువులు కొనుగోలు చేయాలని సూచించారు. గణిత ఉపాధ్యాయులు పాగోలు నాగేంద్రరావు మాట్లాడుతూ మేలుకో వినియోగదారుడా మేలుకో, నీ హక్కుల గురించి తెలుసుకో, అని వివరిస్తూ వినియోగదారుల హక్కుల చార్టులను ప్రదర్శించే విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే నవ్య, జే పద్మ, టీటీ భాస్కర్, బి జాన్సన్, యు శివ నాగరాజు తల్లిదండ్రులు కమిటీ అధ్యక్షులు ఎర్రబాలశివరామకృష్ణ తరులు పాల్గొన్నారు.

## నూతన చెత్త సేకరణ బండ్లను ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర.




**మచిలీపట్నం డిసెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరం 50 డివిజన్లో శానిటేషన్ పనులను మెరుగుపరిచేందుకు నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ బాపిరాజు నూతన చెత్త సేకరణ తోపుడుబండ్లను కొనుగోలు చేశారు. ఈ చెత్త సేకరణ తోపుడుబండ్లను, 850 డబ్బాలను గనుల ,భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. నగరపాలక సంస్థ కొనుగోలు చేసిన 76 తోపుడు బండ్లు విలువ అక్షరాల 19 లక్షల 80 వేలుగా, డబ్బాలు 9 లక్షల 50 వేల రూపాయలుగా తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత పై కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డీసీఎంసీ చైర్మన్ బండి రామకృష్ణ జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు, తెలుగుదేశం సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుబియా ,తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు , కూటమి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుపాడు పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ బహూకరణ

**70,000 రూపాయలు విలువైన ఆర్వో ప్లాంట్ పాఠశాలకు డొనేట్**





**చేజర్ల డిసెంబర్ 24 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని బిల్లుపాడు పాఠశాలకు డెబ్బైవేల రూపాయలు విలువైన ఆర్వో ప్యూరిఫైయర్ మినరల్ వాటర్ ప్లాంట్ ను వారు విరాబక్ యానిమల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సిఎస్ఆర్ ఫండ్స్ వారు తరుపున డొనేట్ చేయడం జరిగింది.ఏరియా బిజినెస్ మేనేజర్ నిఖిల్ రెడ్డి బిల్లుపాడు వాసి వెటర్నరీ డాక్టర్ నాగేంద్ర వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి విద్యార్థులకు మినరల్ వాటర్ను అందించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండారెడ్డి మాట్లాడుతూ 70 వేల రూపాయల విలువైన వాటర్ ప్లాంట్ ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.వెటర్నరీ డాక్టర్ నాగేంద్ర మాట్లాడుతూ నేను ఇదే పాఠశాలలో చదువుకున్నాను.ఈ విద్యా సంవత్సరం నుండి ఒక పేద విద్యార్థిని దత్తత తీసుకొని వారు చదువు పూర్తయ్యే వరకు సహాయ సహకారాలు అందిస్తారని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవిబాబు హమీద్ వెంకటస్వామి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 26న అన్నీ పార్టీల ఏజెంట్లతో ఆర్డీవో సమావేశం

***బిఎల్ఓ బిఎల్ఏ లు సమావేశంలో పాల్గొనాలి ...తహాశీల్దారు ఆర్. మస్తానయ్య***

**చేజర్ల డిసెంబర్ 24 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని అన్నీ పార్టీల సంబంధించిన పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి యూనిట్ ఇంచార్జి బూత్ కన్వీనర్లకు బూత్ లెవల్ ఏజెంట్ లకు బూత్ లెవల్ ఆఫీసర్ లకు 26-12-2025 శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు మండల కేంద్రమైన చేజర్ల మండల పరిషత్ కార్యాలయం నందు సమావేశం హాలు నందు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మరియు చేజర్ల మండలం తహాశీల్దారు వారి అధ్యక్షతన బూత్ లెవెల్ ఏజెంట్ సభ్యులు వర్క్ షాప్ బూత్ లెవెల్ ఆఫీసర్ లతో సమావేశం నిర్వహిస్తున్నట్లు నిర్ణయించామని ప్రతి ఒక్కరు హాజరుకావాలని మండల తహాశీల్దారు ఆర్ మస్తానయ్య తెలిపారు.

## నెర్నూరు నాగులవెళ్ళటూరు లో పొలం పిలుస్తుంది



**చేజర్ల డిసెంబర్ 24 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని నెర్నూరు నాగులవెళ్ళటూరు రైతు సేవా కేంద్రం నందు బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్.సుజాత మాట్లాడుతూ రైతులందరూ వరి నారుమడిలో జింకు లోపం ఉన్నట్లయితే చిలెట్ జింకు 12 శాతం స్ప్రేయార్ చేసుకోవాలని తెలిపారు.అదే విధంగా వరిపంట వేసిన ప్రతి ఒక్క రైతులకు ఎకరాకి మూడు యూరియా బస్తాలు చొప్పున ఇవ్వడం జరుగుతుంది అలానే ప్రతి రైతు వరిపంటకి ఒక ఎకరాని కి 168 రూపాయలు ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలియజేశారు. అలానే ఈకార్యక్రమంలో విఏఎలు నాగభూషణం,శ్రీను మరియు రైతులు పాల్గొన్నారు.

# గోపికా గీతం

**(తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

**పాశురాం - 9**



"తూమణి మాడత్తు చ్చుట్రుం విళక్కెరియ
తూపం కమళ త్తుయిలణై మేల్ కణ్వళరుం
మామాన్ మగళే! మణిక్కదవం తాళ్ తిఱవాయ్
మామీర్! అవళై ఎళుప్పీరో? ఉన్ మగళ్ తాన్
ఊమైయో? అన్ఱి చ్చెవిడో? అనన్దలో?
ఏమప్పెరున్దుయిల్ మన్దిరప్పట్టాళో?
మామాయన్ మాధవన్ వైకున్దన్ ఎన్ఱెన్ఱు
నామమ్ పలవుమ్ నవిన్ఱేలో రెమ్బావాయ్."

వివరణ: మణిమయ భవనం - అత్తగారికి విన్నపం

ఈ పాశురంలో గొల్ల భామలు అత్యంత ఐశ్వర్యవంతురాలైన ఒక గొల్ల భామ ఇంటికి చేరుకున్నారు. ఆ ఇంటి వైభవాన్ని, ఆమె నిద్రను వర్ణిస్తూ, ఆమె తల్లిని (అత్తగారిని) ప్రశ్నిస్తున్న తీరు ఎంతో రమణీయంగా ఉంటుంది.

1. భోగభాగ్యాల నడుమ నిద్ర:

"ఓ మేనమామ కూతురా! స్వచ్ఛమైన మణిమాణిక్యాలు పొదిగిన నీ భవనంలో, నలువైపులా దీపాలు దేదీప్యమానంగా వెలుగుతుండగా, సుగంధ భరితమైన అగరు ధూప పరిమళాలు వ్యాపించి ఉండగా... మెత్తని పట్టు పరుపుపై హాయిగా నిద్రిస్తున్నావా? దయచేసి ఆ మణులతో చేసిన తలుపు గడియ తీసి బయటకు రా."

2. అత్తగారికి (తల్లికి) వేడుకోలు:

లోపలి నుండి ఆమె సమాధానం ఇవ్వకపోవడంతో, గొల్ల భామలు ఆమె తల్లిని (మామీర్) ఉద్దేశించి ఇలా అడుగుతున్నారు:

"ఓ అత్తమ్మా! నీ కూతురు ఇంకా లేవలేదా? నువ్వైనా ఆమెను నిద్రలేపకూడదా? మేము బయట నిలబడి ఇంతగా పిలుస్తుంటే ఆమె పలకడం లేదు, అసలు ఆమెకేమైంది?"

3. నిద్రకు కారణం ఏమిటి?:

"ఆమెకు ఉన్నట్టుండి మాట పడిపోయిందా (మూగదా)? లేక మా పిలుపులు వినపడని చెవిటితనం వచ్చిందా? లేక విపరీతమైన అలసటతో మైమరచి నిద్రిస్తోందా? అదీ కాకపోతే, ఆశ్చర్యకరమైన గాఢనిద్రలో ఉండేలా ఎవరైనా మంత్రం వేశారా?"

4. నామసంకీర్తన:

"మేము సామాన్యులను పిలవడం లేదు కదా! ఆ మాయావి అయిన 'మామాయన్', లక్ష్మీపతి అయిన 'మాధవన్', పరమపద నాథుడైన 'వైకుంఠన్' అంటూ ఆ భగవంతుని అనేక దివ్య నామాలను బిగ్గరగా కీర్తిస్తున్నాము. ఈ నామాలు విన్నా ఆమెకు మెలకువ రావడం లేదా?"

సందేశం - ఆధ్యాత్మిక మేల్కొలుపు

ఈ పాశురం సమాజంలో సామూహిక ప్రార్థన యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తుంది.

భగవదనుభవం: ఆ గొల్ల భామ నిద్ర సామాన్యమైనది కాదు. అది భగవంతుని గుణానుభవంలో మునిగిపోయిన పారవశ్యం. బయట ప్రపంచాన్ని మరచిపోయేంతగా ఆమె కృష్ణ ధ్యానంలో ఉంది.

సామూహిక భక్తి: ఒంటరిగా భగవంతుని అనుభవించడం కన్నా, అందరితో కలిసి (గోష్ఠిగా) స్వామిని సేవించడంలోనే అసలైన ఆనందం ఉందని ఆండాళ్ తల్లి బోధిస్తున్నారు.

అహంకార త్యాగం: "మణిక్కదవం" (మణులతో చేసిన తలుపు) అనేది "నేను, నాది" అనే అహంకారానికి ప్రతీక. ఆ అహంకారపు తలుపులు తెరుచుకుంటేనే భగవంతుని అనుగ్రహం లభిస్తుంది.

పిలుపు: "ఓ యాదవ భామలారా! మేల్కొనండి. మనసును దైవానికి సమర్పించి, ఆ పరమాత్మను అనుభవిద్దాం. రండి, ఆ గోపాలుని సేవలో తరించడానికి అందరూ కలిసి రండి!"

// ఆండాళ్ తిరువడిగలే శరణం//

**-రచయిత: వై.ఎస్. యాదవ్,**
**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

# క్రీడాంధ్రప్రదేశ్ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు

**● రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాము..**

**● ఈనెల 26వ తేదీ వరకు ఎన్టీఆర్ స్టేడియంలో జరగనున్న పోటీలు..**





**గుడివాడ,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** క్రీడాంధ్రప్రదేశ్ రూపకల్పనకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహంతో పాటుగా, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రభుత్వం అనేక విధాలుగా చేయూతనందిస్తుందన్నారు. ఏపీ ఖో ఖో ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో మహిళలు, పురుషుల విభాగంలో నిర్వహిస్తున్న 58వ ఎన్టీఆర్ మెమోరియల్ రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలను ఎమ్మెల్యే రాము బుధవారం ప్రారంభించారు. ముందుగా ఫెడరేషన్ పెద్దలు, కూటమి నేతలతో కలిసి స్టేడియం ప్రాంగణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము.. పోటీల్లో పాల్గొన్న 13 జిల్లాల క్రీడాకారుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పోటీలలో పాల్గొన్న వివిధ జిల్లాల సారధులు ఓత్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. ఏపీను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. గత పాలకుల అస్తవ్యస్త విధానాలతో క్రీడా రంగానికి ఎంతో నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించి, క్రీడాంధ్రప్రదేశ్‌గా రూపొందించే లక్ష్యంతో దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చినట్లు తెలిపారు. పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఖోఖో ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ బాచన చెంచు గరటయ్య మాట్లాడుతూ.. క్రీడలకు నిలయమైన గుడివాడలో సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. 24వ తేదీ నుండి 26వ తేదీ వంకు మూడు రోజులపాటు పోటీలు జరుగుతాయని ఆయన వెల్లడించారు. పోటీల్లో రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుండి మహిళలు, పురుషుల విభాగంలో జట్లు పాల్గొన్నట్లు చైర్మన్ గరటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, ఏపీ ఖో ఖో ఫెడరేషన్ అధ్యక్షుడు మడకా ప్రసాద్, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, కొడాలి రామరాజు, నిమ్మగడ్డ సత్యసాయి, స్టేడియం కమిటీ సభ్యులు వల్లభనేని ప్రసాద్, బొగ్గరపు తిరుపతయ్య, మున్నలూరి లక్ష్మణరావు, రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ సభ్యులు వై. నాగేశ్వరరావు, జి. కిరణ్ బాబు, ఎం. రమణమూర్తి, భాస్కరరాజు, ఆర్. హర్ష, వై. రెడ్డియ్య చౌదరి, కె. వెంకటేశ్వర రావు లు ఖో ఖో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి హనుమంతరావు, ఉపాధ్యక్షుడు సీతారామి రెడ్డి, ఫెడరేషన్ పెద్దలు, కూటమి నాయకులు, స్టేడియం మేనేజర్ యమ్ సత్యనారాయణ, కోకో క్రీడాకారులు, కోచ్ లు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఓపెన్ కరాటే పోటీలలో గౌతమ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**గుడివాడ,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** నవంబర్ 21వ తేదీన సామర్లకోట లోని సూర్య డి.ఎన్.ఆర్ కన్వెన్షన్ హాల్ కాకినాడ నందు విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ నిర్వహించిన 4వ ఇన్విటేషనల్ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే పోటీలలో గుడివాడకు చెందిన డా॥ కె.కె. ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఘనమైన ప్రతిభ చాటారు. 14 సంవత్సరముల లోపు బాల బాలికల వ్యక్తిగత కుమితె, కటా విభాగములో 9వ తరగతి విద్యార్థి బి.చాతుర్య సాయి శ్రీ, ప్రథమ స్థానం, 8వ తరగతి విద్యార్థులు కె.జివితేష్, ప్రథమ స్థానం, డి.అభిరామ్, ప్రథమ స్థానం, వై.గిరీష్ ద్వితీయ స్థానం, ఎమ్. హర్షిత్, ద్వితీయ స్థానం, ఎన్.కె.జాహిద్, తృతీయ స్థానం సాధించారు. 12 సంవత్సరముల లోపు బాలబాలికల వ్యక్తిగత, కటా విభాగములో 6వ తరగతి విద్యార్థులు టి.నాగ శాన్వి, ద్వితీయ స్థానం, పి. రితిక, ద్వితీయ స్థానం, కె.దేదీప్య, ప్రథమ స్థానం, జి.గ్విని ద్వితీయ స్థానం సాధించారు. 10 సంవత్సరముల లోపు బాల బాలికల వ్యక్తిగత, కటా విభాగములో 5వ తరగతి విద్యార్థులు సి.హెచ్. భవగ్న, ప్రథమ స్థానం, వై.కీర్తి, ప్రథమ స్థానం సాధించారు. గెలుపొందిన విద్యార్థులను మరియు కోచ్ ఎన్. వెంకటేశ్వరరావు లను పాఠశాల ఆవరణలో జరిగిన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతి లు అభినందించారు.

# నాట్య మంజరి పురస్కారం పొందిన 'విద్యాలయ విద్యార్థినీ'



**గుడివాడ,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** 1 వ తరగతి చదువుతున్న చిన్నారి అరికేపల్లి సుమన శ్రీ ఇటీవల విజయవాడ లో 'సంస్కృతి విద్యాలయ కల్చరల్ ట్రస్ట్ 'వారు స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఇన్స్టిట్యూట్ (విజయవాడ) లో నిర్వహించిన "అభినయ ఆరాధన – 2025" కార్యక్రమం లో అతి చిన్న వయస్సు లోనే నృత్య కార్యక్రమం లో చేసిన ప్రదర్శనకు గాను 'నాట్య మంజరి' అవార్డు మరియు అతి చిన్న వయస్సు లో నృత్య ప్రదర్శనలిచ్చి ఆకట్టుకున్న సుమనశ్రీ కి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు వారు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ నిచ్చి సత్కరించారు. ఈ సందర్భం గా విద్యాలయ స్కూల్ లో జరిగిన అభినందన సభ లో స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అరికేపల్లి సుమన శ్రీ ని అభినందించారు. ఈ అభినందన కార్యక్రమం లో తల్లి దండ్రులు అరికేపల్లి సుమన శ్రీ ని ఆశీర్వదించారు. ఇలాగే ఇంకా ఎన్నో అవార్డు లు పొందాలని, లైఫ్ స్కిల్స్ ని ఇంప్రూవ్ చేసుకోవాలని, విద్యాలయ డైరెక్టర్ బొప్పన శాంతి, విజయ భాస్కర్ అన్నారు.

# అనాధ మృతదేహాలకు అన్నీ తానై అంత్యక్రియలు...

**● నేటికి 136 అనాధ మృతదేహాలకి అంత్యక్రియలు నిర్వహించి పట్టణ ప్రజల మన్ననలు పొందుతున్న అర్కే..**



**గుడివాడ,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** సొంతవారికి దహన సంస్కారాలు చేయడానికి నామోషీగా ఫీల్ అవ్వటం, వారిని పట్టించుకో కపోవడం లాంటివి జరుగుతున్న ఈ రోజులలో ... అనాథ శవాలను శాస్త్ర ప్రకారం అంత్యక్రియలు చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నాడు పట్టణ బిజెపి అధ్యక్షుడు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్.కె.).. ఎక్కడా.. ఎవరూ అనాధలుగా పోకూడదని సంకల్పంతో తనకు చేతనైన సాయం చేస్తూ అంత్యక్రియలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. స్థానిక సత్యనారాయణ పురం వార్డులో గత కొన్నేళ్లుగా ఒంటరిగా జీవనం సాగిస్తున్న పిడపర్తి కోటేశ్వరమ్మ అనే వృద్ధ తల్లి అనారోగ్యంతో చనిపోవడంతో అక్కడ ఉన్న స్థానికులు ఆర్కే వారియర్స్ కి సమాచారం అందజేయగా పోలీసవారికి తెలియజేసి అన్ని తామై అంతక్రియలు చేసి మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్.. ! ఈ సందర్భంగా ఆర్.కె. మాట్లాడుతూ పవిత్రమైన జన్మ ఏదైనా ఉందంటే అది మానవ జన్మని, ఆ మానవ జన్మకి పరిపూర్ణత కలగాలంటే జన్మించినప్పుడు ఎంత పరిపూర్ణతగా ఉంటారో మరణించినప్పుడు కూడా అదే పరిపూర్ణతగా ఉండాలని మా ఆకాంక్ష అని, మానవత్వాన్ని బ్రతికించాలని ఈ విధంగా చేస్తున్నామని తెలియజేశారు. ఇప్పటివరకు 136 అనాధ మృతదేహాలకి అంతక్రియలు చేయడం అంటే ఆ భగవంతుడు ఇచ్చిన శక్తి అని తెలియజేశారు. మొదటి నుంచి ఇలా చేయడం తనకు అలవాటుగా మారిందని తెలిపాడు. ఈ కార్యక్రమంలో అత్తులూరి రవి కిరణ్, నేతాజీ నైజం లింగవరం, గాదే చరణ్, లంక రాంబాబు మరియు ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

# గుడివాడలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్ల పరిశీలన

**● శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం సందర్శించిన కృష్ణాజిల్లా దేవాదాయ శాఖ అధికారి సాంబశివరావు..**



**గుడివాడ,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** జగన్నాధపురం -పాటిమీద వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక ధనుర్మస మహోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్న సందర్భంలో ఈనెల 30న ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమం నిర్వహించు నిమిత్తం దేవాదాయ శాఖ కృష్ణాజిల్లా మచిలీపట్నం జిల్లా దేవాదాయ శాఖ అధికారి / సహాయ కమిషనర్ వెంకట సాంబశివరావు గుడివాడ తనిఖీదారు సుధాకర్ తో కలిసి శ్రీ స్వామి వారి దేవస్థానమునకు విచ్చేసి ముక్కోటి ఏకాదశి యొక్క ఏర్పాట్లను గురించి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ లింగం శివరామ ప్రసాద్ మరియు సభ్యులను అడిగి తెలుసుకుని ఉన్నారు. మరియు అర్చక స్వామి వేదాంతం అప్పలాచార్యులు ని స్వామి వారికి నిర్వహించే కార్యక్రమముల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మరియు ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులు భక్తులకు ఏర్పాటు చేయుచున్న క్యూ లైన్లు సౌకర్యం మరియు పూలంగి సేవ టికెట్లు, ప్రత్యేక కౌంటర్లు, ప్రసాదము కౌంటర్లు, త్రాగునీరు, ఉచిత మరియు అమ్మ కప్పు ప్రసాదముల కౌంటర్లు, అలంకరణ మరియు కార్యక్రమ వివరములను తెలియజేసి ఉన్నారు. సదరు వివరములు తెలుసుకొని జిల్లా దేవాదాయ శాఖ అధికారి వారు తగిన సూచనలను సలహాలను అందించి ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా సూచించారు. దేవాదాయ శాఖ మర్యాదలతో జిల్లా దేవాదాయ శాఖ అధికారి వారికి ప్రత్యేక దర్శనము గావించి వేద మంత్రోచ్ఛారణ ద్వారా ఆశీర్వచనం గావించి శ్రీ స్వామివారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేసారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**గుడివాడ,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడులకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అబ్బురపరిచే నాటికలు, గీతాలతో సందడి చేశారు. ఈ క్రమంలో ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్రబాబు మాట్లాడుతూ క్రిస్మస్ అనేది యేసుక్రీస్తు జన్మదినాన్ని గుర్తు చేసుకునే పండుగ.. ఈ పండుగ ప్రేమ, శాంతి, దయ మరియు సోదరభావానికి ప్రతీక అని ప్రజలు తమ ఇళ్లను అలంకరించి క్రిస్మస్ చెట్టు ఏర్పాటు చేస్తారన్నారు. పిల్లలు బహుమతులు పొందుతారనీ అన్నారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు ఉంటాయి. కేకులు, స్వీట్లు పంచుకొని ఆనందంగా వేడుకలు జరుపుకుంటారనీ అన్నారు. తరువాత కేక్ కట్ చేసి ఆనందాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సద్గురు బోధానంద స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



**నందిగామ,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** స్థానిక దేవినేని వెంకటరమణ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో శ్రీ సద్గురు బోధనంద స్వామి చారిటబుల్ ట్రస్ట్ అంబారుపేట వారి ఆధ్వర్యంలో రోగులకు అన్నదానం చేశారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు సద్గురు బోధనంద స్వామి ట్రస్ట్ వారు అన్నదానం గావించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపురి నాగేశ్వరరావు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వైయస్ బాబు, ట్రస్ట్ సభ్యులు గోవింద బ్రహ్మచారి, నరసింహారావు, సూరా రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో ఇంటి పేరు మార్పు వసూళ్లకు చెక్..



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామపంచాయతీలో గత నాలుగున్నర సంవత్సరాల నుండి ఇల్లు కొన్న దానికి, పంచాయతీలో ఇంటి పేరు నమోదు చేసుకోవాలి అంటే కొంత మొత్తంలో ఫిజు వసూలు చేసేవారు. ఈ సమస్య గురించి సొసైటీ లో జరిగిన ప్రజాదర్బార్ లో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ద ృష్టికి మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు ఫిర్యాదు చేశారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ఫిర్యాదును బుధవారం పెనుగంచిప్రోలు కార్యదర్శి గొర్రెపాటి శ్యామ్ కుమార్, పిజిఆర్సి నమోదైన ఈ సమస్యను ఇక నుండి అలాంటి ఫీజులను తీసుకోమని లిఖితపూర్వకంగా లెటర్ ను మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు కు అందజేసినారు.

# మహోత్సవం ఎడ్ల బండ్లు కు లాటరీ ద్వారా రైతులు ఎంపిక..





**పెనుగంచిప్రోలు, డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం లో వేంచేసి వున్న ఉత్సవ మూర్తులను సోమవారం ఉదయం ఆలయం వద్ద నుండి రంగుల ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. పడమర బజారు వద్ద అమ్మ వారి రంగుల మండపం( విశ్రాంతి మందిరం ) సాయంత్రం కి అమ్మ వారి పాటు సహదేవతా మూర్తులు చేరుకుంటారు. రాత్రి 10 గంటలకు లాటరీ ద్వారా పోలీస్ స్టేషన్ లో ఎంపికయిన రైతుల ఎడ్ల బండ్ల పై జగ్గయ్యపేట రంగుల మండపం వరకు ఎడ్ల బండ్ల పై సోమవారం రాత్రి కి శ్రీ గోపయ్య స్వామి శ్రీ తిరుపతమ్మ అమ్మవారు మరియు పరివార దేవతామూర్తులు చేరుకుంటారు. అందుకు బుధవారం పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ నందు నమోదు కాబడిన పేర్ల నుండి 24 -12 -2025 లాటరీ ద్వారా తాసిల్దార్ శాంతి లక్ష్మి, పెనుగంచిప్రోలుఎస్ ఐ అర్జున్, స్టేషన్ ఫైర్, ఆఫీసర్ (జగ్గయ్యపేట ) ఆలయం ఇంజ నీరింగ్ విభాగం,. ఈ.ఈ.రమా,ఏ.ఈ.రాజు, పెనుగంచిప్రోలు మండల,సిబ్బంది, రైతులు, మీడియా సమక్షంలో ఎంపిక చేసిన ఎద్దుల బండి వారి వివరములు 1.మొదటి బండి, శ్రీ పెద్ద తిరుపతమ్మ అమ్మవారు బొల్లెపల్లి నవ్య భర్త పుల్లయ్య 2.రెండవ బండి శ్రీ పెద్ద గోపయ్య స్వామి వారు,చుంచు అఖిల్ 3.మూడవ బండి శ్రీ ఉన్న ఊరు అంకమ్మ అమ్మవారు, కొత్తపల్లి తులసి భర్త కృష్ణ, 4.నాలుగవ బండి శ్రీ చంద్రమ్మ అమ్మవారు వేమూరి వెంకట నరసింహారావు, 5.ఐదవ బండి శ్రీ మల్లయ్య స్వామి వారు, పద్మాల లక్ష్మి భర్త లక్ష్మణరావు 6.ఆరవ బండి శ్రీమద్దిరావమ్మ అమ్మవారు గోడపాటి మల్లిక భర్త సాయిరాం 7.ఏడవ బండి శ్రీ వినుకొండ అంకమ్మ అమ్మవారు దురిశాల రంగయ్య 8.ఎనిమిదవ బండి.శ్రీ తిరుపతమ్మ అమ్మవారు ఉత్సవమూర్తిలు పెనుగొండ నాగమణి 9.తొమ్మిదవ బండి శ్రీ గోపయ్య స్వామి వారు ఉత్సవమూర్తులు, దెబ్బల గణేష్ భరద్వాజ్ 10.పదవ బండి శ్రీ పెద్దమ్మ అమ్మవారు లాహోరీ యశోద భర్త శివప్రసాద్ 11.పదకొండవ బండి శ్రీ గుర్రపు వాహనాలు,జాల వెంకటేశ్వర్లు, ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు స్టేషన్ ఆఫీసర్ ఎస్సై అర్జున్, ఫైర్ ఆఫీసర్, దేవాలయ ఈ ఈ రమాదేవి, డిప్యూటీ తాసిల్దార్, శాంతి లక్ష్మి దేవాలయ సిబ్బంది పోలీస్ స్టేషన్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు...

# సుపరిపాలన యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన





**గుడివాడ,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** వాజ్‌పేయి టు మోడీ సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం అంకమ్మ రాజు సాయి మరియు వలపర్ల వెంకటేశ్వరరావుల సంయుక్త ఆధ్వర్యంలో నూతన కార్యకర్తల జాయినింగు మరియు నూతనంగా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమితుడైన సిహెచ్ పద్మరాజు కు సన్మానం చేశారు. వాజ్‌పేయి పుట్టినరోజు సందర్భంగా ఒకరోజు ముందుగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. కేకు కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్ట ప్రసాద్, ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి సిహెచ్ పద్మరాజు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పిల్లి మురళి, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు బద్రి, గుడివాడ పట్టణ మాజీ అధ్యక్షుడు కావేటి దుర్గాప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు చందు ఆంజనేయులు, సీనియర్ నాయకులు శనక్కాయల మురళి, గుంజ సతీష్, ప్రేమ్ కుమార్, పుట్టి వెంకటేశ్వరమ్మ, పద్మావతి మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు జననం మానవాళికి రక్షణ దినం

**- క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన పాస్టర్ రెవ.జోసఫ్ బెన్నీ**



**కాకినాడ,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** క్రీస్తు జననం మానవాళికి రక్షణ దినం అని ఏపీ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు,బెరాక బ్లెస్సింగ్స్ చర్చి బిషప్ రెవ.డాక్టర్ .జోసెఫ్ బెన్నీ అన్నారు. కాకినాడ రూరల్ రమణయ్య పేటలో గల బెరాకా బ్లెస్సింగ్ చర్చిలో ఆయన మాట్లాడుతూ క్రీస్తు జననం (క్రిస్మస్) క్రైస్తవులకు మాత్రమే పండుగ కాదని,ప్రపంచ మానవాళికి పండుగ రోజని ఆయన అన్నారు. ఈ క్రిస్మస్ సందర్భంగా ప్రతి ఒక్కరికీ ఆదేవ దేవుడు ఆనందకరమైన జీవితాన్ని ఇవ్వాలని ఆక్షాంక్షిస్తూ ,ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ తరుపున క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రాహ్మం చౌదరిని కలిసిన టీడీపి నాయకులు...





**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీతిరుపతమ్మ అమ్మ వారిని దర్శించుకున్న తరువా త పెనుగంచిప్రోలు కమ్మ సంఘం నాయకులు బుధవారం కమ్మ కార్పొరేషన్ చైర్మన్ మరియు టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం చౌదరి ని మర్యాద పూర్వకంగా కలిసిన్నారు. పెనుగంచిప్రోలు గ్రామ కాకతీయ కమ్మజన సేవా సమితి సభ్యులు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలయ మాజీ చైర్మన్ కాకాని శ్రీ నివాసరరావు,గింజు పల్లి గోపినాద్ వెల్డి శ్రీనివాసరరావు, చుంచు రమేష్ బాబు,నల్లమోలు వర ప్రసాద్, సూర్య కుమారి.మాజీ ఎం పి టీ సి కాకాని బ్రాహ్మం. మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబుతాడిపుడి సత్యం బాబు. నవీన్.తదితరులు కలిసి ఘనంగా సన్మానం చేచ్చారు...

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత

**కృత్తివెన్ను,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం సీతనపల్లి గ్రామంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో బుధవారం పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అలాగే కూటమి నాయకులు.. పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ విశ్వాసులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ శాంతి ప్రేమ కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. అనంతరం దైవ సేవకులు రెవరెండ్ ఎం స్పర్జన్ కుమార్ ఎన్ అహరోను లు ఎమ్మెల్యే కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసిరావు, డీసీ చైర్మెన్ నెక్కంటి విజయభాస్కరరావు,బంటుమిల్లి డిసి చైర్మన్ కాశి, దేవస్థాన చైర్మన్ చేకూరి వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నాగిడి చెన్నకేశవరావు, ప్రధాన కార్యదర్శి యాదవరెడ్డి కొండ



కొమ్మల్లాపూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీనివాసరావు, తదితరులను సేతనపల్లి సి.ఎస్.ఐ చర్చి పెద్దలు, ఘనంగా సన్మానించారు.

# రహదారుల పునర్నిర్మాణానికి నిధులు తెచ్చేందుకు కృషి : యార్లగడ్డ



**గన్నవరం,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గంలో గోతులు పడి అద్వాన్నంగా ఉన్న రహదారుల పునర్నిర్మాణానికి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు తెలిపారు. మంగళవారం రాత్రి గన్నవరం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ ఇంజనీర్లతో అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని రహదారుల పునర్నిర్మాణానికి సాస్కి నిధులు రూ.6.76 కోట్లు, ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ రూ. 3 కోట్లు మంజూర యినట్లు చెప్పారు. ఈ నిధులతో ముందుగా పూర్తిగా పాడైన రహదారులను పునర్ నిర్మించాలని ఇంజనీర్లను ఆదేశించారు. మిగిలిన రహదారుల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలిపారు. గన్నవరం నియోజకవర్గం లోని వివిధ గ్రామాల్లో విలేజ్ క్లినిక్ ల నిర్మాణానికి ప్రభుత్వ భూముల కొరత ఉందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గన్నవరం మండలంలో 9, బాపులపాడు మండలం లో 4, ఉంగుటూరులో 4, విజయవాడరూరల్ మండలంలో 15 విలేజ్ క్లినిక్ లు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. భూముల కొరత కారణంగా విలేజ్ క్లినిక్ ల నిర్మాణం ఆపవద్దని, భూములు కేటాయించే బాధ్యత తాను తీసుకుంటానని యార్లగడ్డ భరోసా ఇచ్చారు. విలేజ్ క్లినిక్ల నిర్మాణానికి భూములు కొరత ఉన్న గ్రామాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ టి శ్రీనివాస నాయక్, గన్నవరం ఏఈ టీసీ దాస్, ఉంగుటూరు జి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# కుంటముక్కల జడ్పీ హైస్కూల్ కు పిఏ సిస్టం మైకు బహుకరణ

- టీడీపీ మండల కార్యదర్శి లంక నాగేశ్వరరావు అర్థిక సాయంతో పాఠశాలకు మైకు బహుకరణ



**జి.కొండూరు,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** మండలంలోని కుంటముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు టీడీపీ మండల కార్యదర్శి లంక నాగేశ్వరరావు తన సొంత నిధుల నుంచి పిఏ సిస్టం గల మైకు ను బుధవారం బహుకరించారు.ఇటీవల పాఠశాల లో నిర్వహించిన పేరెంట్స్ మరియు టీచర్స్ ఆత్మీయ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ విజ్ఞప్తి మేరకు లంక నాగేశ్వరావు తన సొంత నిధుల వెచ్చించి పిఏ సిస్టం గల మైకులు ఇస్తానని హామీయిచ్చారు.ఆత్మీయ సమావేశంలో ఇచ్చిన మాట ప్రకారం లంక నాగేశ్వరరావు తన బర్తడే (పుట్టినరోజు) డిసెంబర్ 24 వ తేదీ బుధవారం రూ. 16000లు విలువగల పిఏ సిస్టం మైకును పాఠశాల హెచ్ ఎం షరీఫ్ కి అందజేశారు. సందర్భంగా హెచ్ఎం, ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థులు లంక నాగేశ్వరావు కి పుట్టినరోజు శుభాకాంక్షలు ,మైకు బహుకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల మాజీ కార్యదర్శి లంక రామకృష్ణ వర ప్రసాద్,కుంటముక్కల పీ ఏ సీ ఎస్ చైర్మన్ సుఖవాసి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో పాస్టర్లకు రూ.51 కోట్లు విడుదల

- కూటమి ప్రభుత్వం హామీల అమలులో నిబద్ధత
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం పాస్టర్ల గౌరవ వేతనం కింద రాష్ట్రవ్యాప్తంగా రూ.51 కోట్లను 24 గంటల వ్యవధిలోనే విడుదల చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం ఎమ్మెల్యే కార్యాలయం నుండి విలువడిన ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే నియోజకవర్గంలో 50 మంది పాస్టర్లకు గాను రూ.30 లక్షల మొత్తాన్ని విడుదల చేసినట్లు ఆమె ప్రకటనలో పేర్కొన్నారు.క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆమె హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని క్రమంగా నెరవేరుస్తోందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యంగా మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీలకు ధన్యవాదాలు తెలియజేస్తూ పాస్టర్ల గౌరవ వేతనాల విడుదల ఇందుకు నిదర్శనమని, భవిష్యత్తులో కూడా సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తృతంగా అమలు చేస్తామని ఆమె భరోసా ఇచ్చారు.

# శ్రీ వాసవీ మహిళామండలి అధ్యక్షురాలు సావిత్రి కి సత్కారం

**పెడన,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** పెడన పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలుగా ఎంపికైన మామిడి సావిత్రిని స్థానిక శ్రీ వాసవి క్షేత్రం నందు జరిగిన ఒక కార్యక్రమంలో అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) మంజులత దంపతులు అభినందించారు. పుష్పగుచ్చం ఇచ్చి పూలదండ దృశ్యాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలిగా ఎన్నికైన మామిడి సావిత్రి ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆశీస్సులతో ఆధ్యాత్మిక సేవా కళా రంగాల్లో మంచి కార్యక్రమాలను చేస్తూ అందరి ప్రశంసలను అందుకోవాలని ఆకాంక్షించారు. సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ నాకు అధ్యక్ష పదవి రావటానికి తమ పూర్తి సహాయ సహకారాలు అందించిన డా. కొల్లూరి కి క ృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ వాసవి మహిళా మండలి గౌరవాధ్యక్షురాలుగా తమ్మన లక్ష్మీ తాయారు ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి పద్మ ఉపాధ్యక్షురాలుగా కొల్లిపర స్వర లేఖ జూపూడి రత్న స ృజన కోశాధికారిగా కొమ్మూరి సుమన ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పొన్నూరు అపర్ణ ప్రోగ్రాం కన్వీనర్ గా కేతేపల్లి చంద్రకళ తదితరులను కొత్తగా నియమిస్తూ మిగిలిన కమిటీ సభ్యులందరినీ యధావిధిగా



కొనసాగిస్తానని మామిడి సావిత్రి తెలియజేశారు. ఈ సందరరేగా పట్టణ కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షరాలు కొమ్మూరి విజయదుర్గ శ్రీ వాసవి మహిళా మండలి ఉపాధ్యక్షురాలు జవ్వాజి మాధవి మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం తదితర స్వఛరేద సేవా సంస్థల ప్రతినిధులు పలువురు మామిడి సావిత్రిని అభినందించారు.

# మెదడుకు, శరీరానికి తగిన విశ్రాంతినిచ్చి చదివితే గుర్తుండిపోయేలా చదివే శక్తి లభిస్తుంది..

- టెన్త్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచనలు.
- మూడు మండలాల టెన్త్ విద్యార్థులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం





**అవనిగడ్డ,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** శ్రద్ధగా చదవాలి మననం చేసుకోవాలి సరైన విశ్రాంతి తీసుకోవాలి అని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ టెన్త్ విద్యార్థులకు సూచించారు. బుధవారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల ప్రభుత్వ పాఠశాలల టెన్త్ విద్యార్థులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ తమ స్వరాష్ట్రం కర్ణాటకలో తాను టెన్త్ పరీక్షల్లో మొదటి స్థానం సాధించేందుకు అనుసరించిన స్వీయ అనుభవం చెప్పి స్ఫూర్తినిచ్చారు. విద్యార్థులు నిద్రాహారాలు మాని చదివితే బుర్రకు ఎక్కదన్నారు. మెదడుకు, శరీరానికి రోజుకు తగిన విశ్రాంతినిచ్చి చదివితే గుర్తుండిపోయేలా చదివే శక్తి లభిస్తుందన్నారు. చదివే ముందు ఐదు నిమిషాలు ప్రాణాయామం, చదివిన తరువాత మననం చేసుకోవటం ముఖ్యం అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించాలనే పట్టుదలకు తోడు గ్రూప్ స్టడీ ఇంపార్టెంట్ అన్నారు. విద్యార్థులు తమకు పట్టున్న సబ్జెక్ట్ గురించి ఆ సబ్జెక్టులో బలహీనంగా ఉన్న విద్యార్థికి వివరించే ప్రయత్నం చేస్తే ఇద్దరికీ పాఠం బాగా గుర్తుంటుందన్నారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కృష్ణా జిల్లా టెన్త్ ఫలితాల్లో స్టేట్ టాప్-5లో రావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రతి హైస్కూల్లో టాపర్స్ 590/600 మార్కులు సాధించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది టెన్త్ ఫలితాల్లో నియోజకవర్గం ఉత్తమ స్థానంలో నిలిచినప్పటికి, తప్పిన కొద్దిమంది విద్యార్థులు ఎక్కువ సబ్జెక్టుల్లో తప్పిన అంశాన్ని గమనించి ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు తమలోని భయాన్ని పూర్తిగా విడనాడి పట్టుదల, క్రమశిక్షణతో చదివి నియోజకవర్గానికి జిల్లాలో రాష్ట్రంలో మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారి యూవీ సుబ్బారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మన్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, ఆరు మండలాల ఎంఈఓలు, మూడు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, విద్యా శాఖ సిబ్బంది పాల్గొన్నారు. తేనె చినుకులు పుస్తకావిష్కరణ. ఈ సందర్భంగా పురిటిగడ్డ హైస్కూల్ ప్లస్ తెలుగు అధ్యాపకురాలు ఓలేటి ఉమా సరస్వతి తమ హైస్కూల్ విద్యార్థులు రచించిన కవితలతో ముద్రించిన తేనె చినుకులు పుస్తకాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, డీఈఓ ఆవిష్కరించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రంగాల్లో నిపుణులతో అవగాహన, శిక్షణ ఇచ్చారు. అతిథులను చైర్మన్ లంకమ్మ ప్రసాద్ ఘనంగా సత్కరించారు.

# సినీ ప్రముఖ నటులు స్వర్గీయ చలపతిరావు పేరు మీద అన్నదాన కార్యక్రమం





**విజయవాడ,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** శిరిడి సాయి సద్గురు సేవ సుహాస్ ట్రస్ట్ వారి సౌజన్యంతో బుధవారం రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి మరియు సీనియర్ న్యాయవాది అయిన గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ మరియు శాలివాహన సంఘం చైర్మన్ పి ఈశ్వర్ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నటుడు మరియు బుల్లితెర హీరో రాజ్ కుమార్, బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ కె బాష కలసి ఈరోజున సినీ నటుడు స్వర్గీయ టి చలపతిరావు పేరును అన్నదాన కార్యక్రమము నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి విచ్చేసిన క్షతగాత్రుల తాలూకా వారు సుమారు 400 మంది అన్నదానం స్వీకరించారు. ఈ సందర్భంగా సినీ నటుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ తన తొలి సినిమా విజయవాడలోనే షూటింగ్ జరిగిందని దానికి స్వర్గీయ చలపతిరావు తో పని చయటం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. సినీ నటులు చలపతి రావు తనకు అన్నగా, మార్గదర్శకుడిగా నీరంగమందు సహాయం చేశారని అతని సలహా మేరకే తాను టీవీ సీరియల్స్ లలో నటించుచున్నా అన్నారు. సినిమాల కన్నా, టీవీ సీరియల్స్ లోనే తనకు ఎక్కువ పేరు ప్రతిష్టలు వచ్చినాయని దానంతటికీ కారణం స్వర్గీయ చలపతి రావు ఆశీస్సులే అన్నారు. అటువంటి వ్యక్తి పేరు నా జరుగుతున్న ఈ అన్నదాన కార్యక్రమంలో తాను పాల్గొనటంలో దైవ నిర్ణయం మరియు ఆయనకు దేవుడు కల్పించిన అద ృష్టంగా భావిస్తున్నానని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా అన్న స్వీకారం చేసిన వారందరూ రాజ్ కుమార్ ని ఇంకా మంచి సీరియల్లో నటించాలని దీవించినారు. ఈ సందరరేగా తెలుగుదేశం అధికార ప్రతినిధి మరియు సీనియర్ న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణ మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమము అందరికీ మార్గదర్శకం అవ్వాలన్నారు. ప్రముఖులు వచ్చి ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం వల్ల, దీన్ని ఇతర ప్రజలు ఆదర్శంగా తీసుకొని ఇలాంటి కార్యక్రమాలు విజయవాడ అంతా చేసి ఆకలిగా ఉన్న వారిని ఆదుకోవాలని పత్రికా ముఖంగా కోరినారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ కె బాష మాట్లాడుతూ సినీ నటుడు రాజ్ కుమార్ సామాన్య వ్యక్తిగా అందరితో కలిసిపోయి హాస్పిటల్ కి వచ్చిన రోగుల మనోధైర్యాన్ని పెంచారన్నారు ఇటువంటి అన్నదాన కార్యక్రమాలు భవిష్యత్తులో ఇంకా జరగాలని కోరినారు. ఈ కార్యక్రమానికి సహకరించిన హాస్పిటల్ వారికి పాల్గొన్న బెజవాడ బార్ అసోసియేషన్ సెక్రెటరీ కె.వి.రంగారావు, కోశాధికారి ముద్దాడ సత్యనారాయణ, తెలుగుదేశం లీగల సెల్ చైర్మన్ మరియు న్యాయవాది అయినటువంటి మెట్టపల్లి సత్యనారాయణ మరియు న్యాయవాది సింగ్ కి ఇతర సభ్యులకు ధన్యవాదాలు తెలియపరచినారు.

# అభిమాని ఇంట ... అనుకోని అతిధి



**చంద్రగిరి,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** రామిరెడ్డిపల్లె పంచాయతీలోని టిడిపి అభిమాని ఇంటికి అనుకోకుండా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వెళ్లారు. రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం యాదవ్ ఇంటికి ఎమ్మెల్యే వెళ్లి కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని వారింట తేనేటి విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రిస్టమస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ ఎంపీడీవోలు



**విస్సన్నపేట,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గద్దల మల్లయ్య, ఎంపీడీవో సిహెచ్ చిన్న రాట్నాలు లూర్దునగర్ మత పెద్దల ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాల యేసుకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# వైకుంఠధామమునందు మార్చురీ గది ప్రారంభం

## -మార్చురీ గదిని ప్రారంభించిన ప్రధాన దాత డా.కొల్లి కృష్ణా రెడ్డి

**మైలవరం,డిసెంబర్ 24 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలోని లయన్స్ వైకుంఠధామమునందు లయన్ నివ ృత్ రావు ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన మార్చురీ గదిని ప్రధాన దాత డా.కొల్లి కృష్ణా రెడ్డి బుధవారం ప్రారంభించారు.మైలవరం పరిసర ప్రాంతాలలో ఎక్కువ మంది ఎన్ ఆర్ ఐ ( NRI) లు ఉండటం, వారి ఇండ్లలో



ఏదైనా ఆపద సంభవించినపుడు పార్థివ శరీరమును విజయవాడ మార్చురీలో ఉంచవలసి వస్తుందని గమనించి ద్వారకాతిరు మల దేవస్థానముల చైర్మన్,లయన్స్ వైకుంఠధామమును సుందరముగా తీర్చిదిద్దిన ఎస్ వి సుధాకరరావు దాతల సహకారముతో సుమారు రూ. 5 లక్షల ఖర్చుతో మైలవరం వైకుంఠధామమునందు మార్చురీని ఏర్పాటు చేశారు.ఈ మార్చురీ నిమిత్తం డా.కొల్లి కృష్ణా రెడ్డి రూ.2లక్షలు, పొన్నూరు నరసయ్య మాస్టారు జ్ఞాపకార్థం గోపాలరావు రూ 50వేలు, మైలవరం గౌడ సంఘం తరుపున రూ. 75 వేలు విరాళము గా ఇచ్చారు.

**సేవా ద ృక్పథం కలిగిన దాతలు ముందుకు రావాలి:ఎస్ వి సుధాకరరావు..** ఈ సందర్భంముగా ఎస్ వి సుధాకరరావు ఒక ప్రకటన చేస్తూ ప్రజలకు ఉపయోగపడే వైకుంఠ ధామములో మౌలిక వసతుల ఏర్పాటుకై సేవా ద ృక్పథం కలిగిన దాతలు ముందుకు రావాలని కోరారు.మైలవరం పట్టణ ప్రజలే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాలవారు కూడా వైకుంఠధామమును ఉపయోగించుకుంటున్నారని తెలిపారు.ప్రజలకు కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేసి తక్కువ ఖర్చుతో దహనక్రియలు చేసుకొనే వీలు కల్పించామన్నారు.రూ.18 లక్షల ఖర్చుతో కర్మల భవనం ఏర్పాటుచేశామని, కేవలం మూడు వేల ఖర్చుతో పెద్దకర్మలు చేసుకో వచ్చున్నారు. ప్రస్తుతం కట్టెపుల్లలకు ఇబ్బందిగా ఉన్నందున దహనక్రియలకై రూ. 45 లక్షల ఖర్చు కాగల గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు. వైకుంఠధామము లోపల సిసి రోడ్లు, గార్డెన్ ఏర్పాటుకు కూడా క ృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమములో మహా ప్రస్థానం వ్యాన్ ను బహుకరించిన డా. పూర్ణచంద్రరావు, లయన్ పెద్దలు ఏరియా లీడర్ మూల్పూరి ఉపేంద్ర, Gat వైస్ చైర్మన్ గాంధీ, GST కో ఆర్డినేటర్ ముత్యప్రసాద్, లయన్ జాస్తి వెంకటేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ చలవాది మధు, లయన్స్ అధ్యక్షులు నాగభూషణం, కొప్పు సత్యం, బయన శ్రీనివాసరావు, మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివ ృద్ధి కమిటీ చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్,లయన్ మెంబర్స్, శ్రీవారి సేవకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188